


కనుమరుగవుతున్న పంటపొలాలు
అనుమతుల్లేకుండానే భూమి చదును
కొనసాగుతున్న భూమాఫియా ఆగడాలు




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 23, మే, 2023 16 పేజీలు







# జాతీయ రహదారి పనులను అడ్డుకున్న అటవీ శాఖ




రెవెన్యూ, ఫారెస్టు శాఖల మధ్య వివాదాలు

మూడు జేసీబీలు స్వాధీనం కేసు నమోదు

ములుగు అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ శంకర్

ప్రభుత్వ భూమినే అనుమతులు ఉన్నాయి

ములుగు తహశీల్దార్ సత్యనారాయణ స్వామి




# జాతీయ రహదారి పనులను అడ్డుకున్న అటవీ శాఖ

**ములుగు, మే 22, ప్రభాతవార్త :**
అటవీ శాఖ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో అనుమతులు లేవంటూ అటవీ శాఖ అధికారులు రోడ్డు విస్తరణ పనులను అడ్డుకుంటున్నారు. రెండు శాఖలకు సమన్వయం లేకపోవడంతో ములుగు జిల్లా వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతుంది. గతంలో ములుగు జిల్లా కేంద్రంలో సమీకృత భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో భవన సముదాయాన్ని నిర్మించేందుకు పూనుకోగా అటవీ శాఖ పనులను అడ్డుకొని, పనులు చేస్తున్న మిషనరీలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. తాజాగా సోమవారం ఉదయం 163 నేషనల్ హైవే పనుల విస్తరణలో భాగంగా మల్లంపల్లి గ్రామం నుండి జాకారం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను యంత్రాలతో తొలగిస్తుండగా ఫారెస్టు అధికారులు అక్కడికి చేరుకొని అటవీ భూమని, అనుమతులు లేకుండా పనులు చేయడం సరికాదని అడ్డుకొని జేసీబీలను స్వాధీనం చేసుకున్నారు. సమాచారం అందుకున్న రెవెన్యూ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని రోడ్డు వెడల్పు పనుల కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయని, మల్లంపల్లి నుండి జాకారం వరకు రోడ్డుకు ఇరువైపుల ప్రభుత్వ భూములు ఉన్నాయని పనులు అడ్డుకోవడం ఏంటని వారు ప్రశ్నించారు. జిల్లాలోని రెవెన్యూ, ఫారెస్టు శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. అయితే మల్లంపల్లి నుండి జాకారం వరకు అటవీ భూముల్లో అనుమతులు లేకుండా రోడ్డు పనులు చేస్తూ చెట్లను తొలగిస్తున్నారని, అందుకు తాము రోడ్డు పనులను నిలిపి వేసి, మూడు జేసీబీలను స్వాధీనం చేసుకున్నామని, ఏఈ పై, కాంట్రాక్టర్ పై కేసులు నమోదు చేసినట్లు ములుగు రేంజ్ ఆఫీసర్ శంకర్ పేర్కొన్నారు. రోడ్డు విస్తరణ పనులు ప్రభుత్వ భూమిలోనే జరుగుతున్నాయని రెవెన్యూ అధికారులు తెలిపారు. మల్లంపల్లి నుండి జాకారం వరకు రోడ్డు ఇరువైపుల ప్రభుత్వ భూమిలోనే పనులు జరుగుతున్నాయి. 1952 పహణీల ప్రకారం అది ప్రభుత్వ భూమి అని, 53/2 నుండి 53/19 వరకు 67/2 నుండి 67/19 వరకు సర్వే నెంబర్లలో పాత రికార్డులలో, కొత్త రికార్డుల్లో, మ్యాప్ లలో సైతం అది ప్రభుత్వ భూమిగా నమోదైందని తహసీల్దార్ సత్యనారాయణ స్వామి తెలిపారు మేడారం జాతర సందర్భంగా ప్రభుత్వం ఆదేశం మేరకు అనుమతులతో పనులు వేగవంతంగా చేపట్టి ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు.









# జీవవైవిధ్యం తోనే మానవ మనగడ

## ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాకూర్



**వరంగల్ ప్రభాతవార్త మే 22:**
ప్రపంచ జీవవైవిధ్యం దినోత్సవం సందర్భంగా ఏ.వి.వి కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జీవవైవిధ్యం పునరుద్ధరనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ రాగూర్ రతన్ విచ్చేసి వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, జీవవైవిధ్యం భూమి, జీవుల మధ్య భేదాన్ని జీవవైవ్యం అంటామని భూమిపై ఉన్న అనేక మిలియన్ల వివిధ జాతుల జీవవైవిధ్యం కొన్ని లక్షల సంవత్సరాల పరిణామం చెందుతుందని అన్నారు. జీవన శైలితో పర్యావరణం కాలుష్యమై ప్లాస్టి వినియోగము చెట్లను నరకడం అధిక ఆష్మోగ్రతలు నియంత్రణ లేకపోవడం ఏసీలు రిఫ్రిజిరేటర్లు అధికంగా వాడటం తద్వారా భూగోళం వేడెక్కి జీవ రాశులకు పెద్ద ముప్పుందని కావున ప్రతి ఒక్కరూ చెట్లను, వివిధ పీవజాతులను పరిరక్షించాలని ప్లాస్టిక్కు ఏసీలు రిఫ్రిజిరేటర్లు తక్కువలో వాటి పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ భూజెందర్ రెడ్డి, ఎస్ సంజీవ, డాక్టర్ అనిత పర్యావరణ కార్యకర్తలు బండ కాళీ ప్రసాద్, చేరాల సర్వేషం, చందన గీత శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలులో దోపిడిని అరికట్టాలి

## బొట్ల చక్రపాణి డిమాండ్



**వేలేరు ప్రభాతవార్త మే 22:**
అకాల వర్షాలు రాబోతున్నాయి రైతులు పండించిన పంట కొనుగోలు ఈక్షణమే చేయాలని ఐకెపి సెంటర్లు, మిల్లర్ల దోపిడిని వెంటనే అరికట్టాలని తెలంగాణ ప్రజాసంఘాల ఐక్య పోరాట వేరికల జిల్లా నాయకులు బొట్ల. చక్రపాణి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో ప్రజాసంఘాల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ అకాల వర్షాల దృష్ట్యా ప్రభుత్వం వెంటనే వడ్ల కొనుగోలు వేగవంతం చేసి రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి మద్దతు ధర ఇవ్వాలని అన్నారు. ఐకెపి కేంద్రాల్లో వడ్ల కొనుగోలు సందర్భంగా క్వింటాకు 5 కిలోలు తరుగు పేరుతో అలాగే మిల్లుకు పోయిన తర్వాత మిల్లర్లు 8 కిలోలు తరుగు పేరుతో తీస్తున్నారని ఆరోపించారు.

దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని వడ్ల కొనుగోలు సందర్భంగా ఐకెపి సెంటర్లు మిల్లు దగ్గర జరిగే దోపిడిని జిల్లా అధికారులు అరికట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశాలలో మంచినీరు, టెంటు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ పనిముట్ల కిరాయి డబ్బులు, కొలతలు లేకుండా కూలి ఇవ్వాలని అన్నారు. పెండింగ్ ఉన్న ఉపాధి హామీ కూలీల డబ్బులను తక్షణమే చెల్లించాలని లేనియెడల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సారా వెంకటేష్ ఏం రాజు, ఎ.శ్యాము, ఏ.వెంకటేష్, బంక శ్రీనివాస్, బాణాల సుధాకర్, కొయ్యడ శంకర్, జోగు శంకర్, తిరుపతి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి స్మగ్లర్ పై పీడీయాక్ట్

**వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 22:**
గంజాయి స్మగ్లర్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం పీడీయాక్ట్ ఉత్తర్వులు జారీ చేసారు. ఆంధ్ర ప్రదేశ్ నుండి వరంగల్ మీదుగా మహారాష్ట్రకు గంజాయి స్మగ్లింగ్ పాల్పడుతున్న మహారాష్ట్ర మాలేగావ్ ప్రాంతానికి చెందిన షేక్ మహాబూబ్ ఆలియాస్ యకూబ్‌పై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్ జారీచేసిన పీడీయాక్ట్ ఉత్తర్వులను వర్దన్నపేట సర్కిల్ఇన్స్పెక్టర్ జీ.సదన్ కుమార్ నిందితుడికి చర్లపల్లి జైలులో అందజేసారు. పీడీ యాక్ట్ ఉత్తర్వులను అందుకున్న నిందితుడు గత సంవత్సరం నవంబర్ 19వ తేదిన మరో ఐదుగురు నిందితులతో కల్సి ఆంధ్రప్రదేశ్ నుండి మహారాష్ట్రకు గంజాయి అక్రమ రవాణాకు చేస్తుండగా జఫర్ గడ్ పోలీసులు ఈ ముఠాను అరెస్టు చేసారు. ఈ ముఠా నుండి పోలీసులు పదిలక్షల విలువగల వంద కిలోల గంజాయితో పాటు రెండు కార్లు, ఐదు సెల్ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకొని జైలుకు తరలించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో దేశ అభివృద్ధి కీలకమైన యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మార్చేందుకుగాను మత్తుపదార్థాల అక్రమరవాణాకు పాల్పడితే సహించేది లేదని అలాగే చట్ట వ్యతిరేక కార్యాలపాలకు పాల్పడితే పీడీ యాక్ట్ క్రింది కేసులు నమోదు చేస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.



# పేద ప్రజలకు కాంగ్రెస్ తోనే సాకారం



## మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 22:**
మండలంలోని జిలుగుల జగన్నాధపుర్ గ్రామాలలో పల్లె పల్లెకు కాంగ్రెస్ నినాదంతో ముందుకు వెళ్తున్నామని ప్రతి గ్రామములో జెండా ఆవిష్కరిస్తామని ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి తెలియజేశారు. అదికార పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని బిజెపి రాష్ట్రంలో పగటి కలల కుంటుందని హెద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం వైఫల్యాలతో అధికార అభద్రతా భావంలోకి కూరుకు పోయిందని అన్నారు. అహంకారం అధికార దర్వినియోగం మండల స్థాయివరకు చేరుకుందని ప్రజా సమస్యలకంటే అక్రమాలకు అక్రమార్జనకు బరి తెగించారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాకుంటే తెలంగాణ ఎడారిగా మారే ప్రమాధం ఉందని రాష్ట్రం అప్పుల ఊబిలోకి కూరుకు పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి తో పాటుగా పిసిసి సభ్యులు బొమ్మన పల్లి అశోక్ రెడ్డి, మండల అధ్యక్షులు సకినే సంతాజి, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హింగె శ్రీకాంత్, మండల మహిళా అధ్యక్షురాలు సుష్మా రెడ్డి, ఎంపిటిసి ఇంద్ర సేనా రెడ్డి, సర్పంచ్ లు చల్ల మల్లా రెడ్డి, దాట్ల రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల ప్రవీణ్, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, గ్రామ శాఖామహిళా అధ్యక్షురాలు తారళ్ళపల్లి దేవేంద్ర, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు ఉన్నారు.

# అమెరికాలో కేటిఆర్‌కు ఆతిథ్యం ఇచ్చిన నర్సంపేట ఎన్ఆర్ఐ

నర్సంపేట, మే 22, ప్రభాతవార్త
రాష్ట్ర పురపాలక ఐటి శాఖ మంత్రి కేటిఆర్ ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లగా నర్సంపేట పట్టణానికి చెందిన ఎన్ఆర్ఐ పిన్నా భాస్కర్ కేటిఆర్‌కు ఆతిథ్యం ఇచ్చారు. పర్యటనలో భాగంగా న్యూయార్క్ కేఫ్‌కే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో మంత్రి కేటిఆర్‌కు ఎన్ఆర్ఐ బిఆర్ఎస్ నాయకుడు పిన్నా భాస్కర్ ఘన స్వాగతం పలికారు. మంత్రి కేటిఆర్ పలు సమావేశాలలో పాల్గొనే క్రమంలో భాస్కర్ స్వయంగా మంత్రిని తన కారులో తిప్పుతూ పర్యటన కొనసాగించారు. న్యూయార్క్‌లో పర్యటన కొనసాగినంత సేపు భాస్కర్ మంత్రి వెంటే ఉన్నారు. అదేవిధంగా మరికొంత మంది ఎన్ఆర్ఐలు మంత్రితో కలిసి న్యూయార్క్ వీధుల్లో తిరిగారు. అదేవిధంగా వాషింగ్‌టన్‌తో పాటు



ఇతర ప్రాంతాల్లో కూడా ఎన్ఆర ్ఐలు కేసిఆర్‌తో కలిసి ఉన్నట్లు భాస్కర్ తెలిపారు.

## ప్రాణాంతకమైన గుంతను పూడ్చరా..?

వెంకటాపూర్, మే 22, ప్రభాతవార్త :



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట గ్రామ సమీపంలోని మారేడు గొండ చెరువు కట్ట తెగిన ప్రాంతంలో రోడ్డుపై ప్రమాదకర గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతలను పూడ్చకుంటే ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొంది. గతంలో ఇదే ప్రాంతానికి సమీపంలో ఏర్పడ్డ గుంతల కారణంగా ప్రమాదం జరిగి ఆనందపురం గ్రామానికి చెందిన ఒక రైతు ప్రాణాలు పోయాయి. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకర గుంతలను వెంటనే పూడ్చివేయాలని ప్రజలు కోరుతున్నారు.

## సిఎం సానుకూల దృక్పథంపై జేపీఎస్‌ల హర్షం

ములుగు, మే 22, ప్రభాతవార్త :
జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం కేసిఆర్ పర్మినెంట్ చేయడానికి సానుకూలంగా స్పందించి, విధి విధానాలు రూపొందించేందుకు పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాను ఆదేశించడంపట్ల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ములుగు జిల్లా కమిటీ సోమవారం హర్షం వ్యక్తం చేసింది. తమను పర్మినెంట్ చేయాలని గత కొద్ది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరిస్తామని సమ్మె విరమించి విధుల్లో చేరాలని కోరగా వారు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో మాట్లాడి విధుల్లో చేరారు. దీనితో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పెంట రఘు, ప్రధాన కార్యదర్శి జనార్ధన్, సంయుక్త కార్యదర్శి మూడ్ వరంసింగ్, కోశాధికారులు గోగు శ్రీనివాస్, విద్యాధర్ రెడ్డి లతో పాటు తొమ్మిది మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఉన్నారు.

## ఈ నెల 24న రామప్ప భూముల వేలం

వెంకటాపూర్, మే 22, ప్రభాతవార్త :
రామప్ప దేవాలయం భూముల వేలం ఈ నెల 24 న నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ బిల్ల శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌కు గాను వెంకటాపూర్ మండలంలోని రామంజపూర్ గ్రామ శివారులో 1.37 ఎకరాల భూమికి రూ. 5 వేలు, పాలంపేట గ్రామ శివారులోని 3.20 ఎకరాల భూమికి 30 వేలు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఆయన తెలిపారు. అలాగే గోవిందరావుపేట మండలంలోని 10.14 ఎకరాలకు గాను రూ. 50 వేలు ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.



## కాల్వపెల్లి కన్నీరు పెడుతోందా..?

- -60 ఇండ్లు పూర్తిగా .. మరొక 14 ఇండ్లు పాక్షికంగా ధ్వంసం
- -చెట్లు విరిగి పడి దుమ్మంతా ఇండ్లల్లో పోసెను
- -కరెంటు లేని కారు చీకట్లో ప్రాణాలు గుప్పెట్లోనే ..
- -ఆదివాసీలకు ఐటిడిఏ ద్వారా ఆర్థికంగా చేయూత
- -ఇతర వాళ్ళకు కళా మెటీరియల్ స్కీం ద్వారా ఆదుకుంటాం
- -కలెక్టర్ ఆదేశాల మేరకు పరామర్శించిన తహసిల్దార్ శ్రీనివాస్



మేడారం, ప్రభాతవార్త :
ప్రకృతి కన్నెర్ర చేయగా గాలి దుమారం లేచి ఇండ్లు కూలిన కాల్వపెల్లి కన్నీరుపెడుతుందా అనే విధంగా మారింది. హృదయం విదారకంగా ఉంది. ఆ గ్రామం సందర్శించి చూసే వాళ్ళకు కన్నీరు పెట్టక మానరు అనే విధంగా దుర్భరంగా మారింది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలానికి దూరంగా విసిరిపారేసినట్లుగా ఉంటున్న కాల్వపెల్లిపై గాలి దుమారం తీవ్రమైన స్థాయిలో దాడి చేసింది. చెట్లు విరిగిపడ్డాయి. కరెంటు లేక కారు చీకట్లోనే పరుగులు తీసాము .. కాల్వపెల్లిలో ఆ రోజు నెలకొన్న దుర్ఘటన భయంకరంగా మారింది అని గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా విలపించసాగారు. కనివిని ఎరుగని రీతిలో దుర్ఘటన జరిగింది. ఈ విషయం బాహ్యాప్రపంచానికి మరుసటి రోజే తెలిసినప్పటికి సహాయక చర్యలు చేపట్టిన దాఖలాలు లేవంటున్నారు. పాలకపక్షం నేతలు పట్టింపులేనట్లుగా ఉన్నారు. కనీసం జిల్లా కలెక్టర్ కూడా సందర్శించకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారు.

-ఆదివాసీలకు ఐటిడిఏ ద్వారా ఆర్థిక చేయూత

తాడ్వాయి తహసిల్దార్ ములకనూరి శ్రీనివాస్ సోమవారం కాల్వపల్లి గ్రామాన్ని సందర్శించారు. గాలి దుమారానికి భారీ స్థాయిలో కూలిన ఇండ్లను పరిశీలించి ఆరు ఇండ్లు పూర్తిగా ధ్వంసం కాగా .. మరొక 14 ఇండ్లు పాక్షికంగా ధ్వంసం అయ్యాయని గ్రామస్తులు చూపించారు. ఇంటి సామాగ్రి అంతా పనికిరాకుండా అల్లకల్లోలం అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ .. పూర్తిగా కూలిన ఆరు ఇండ్ల బాధితులకు పాక్షికంగా కూలిన 14 ఇండ్ల బాధితులకు కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి సహాయం అందిస్తామన్నారు. గిరిజనులకు మాత్రం ఏటూరునాగారంలోని ఐటిడిఏ ద్వారా కూలీన ఇండ్లను పునఃనిర్మించే విధంగా సహకారం అందిస్తామన్నారు.ఇతర కులాల వాళ్ళకు కళా మెటీరియల్స్ స్కీం కింద సహాయ సహకారాలు అందుతాయన్నారు. కాల్వపెల్లిలో జరిగిన ఈ దుర్ఘటన దురదృష్టకరమని అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య ఆదేశాల మేరకు తాను గ్రామాన్ని సందర్శించినట్లు తెలిపారు. కాల్వపెల్లి సమస్యను నివేదికల ద్వారా కలెక్టర్‌కు సమర్పిస్తామన్నారు.

-ఇంకెంతకాలం ఎదురుచూపులో

ప్రకృతి కన్నెర్రచేయగా ఇండ్లు కూలి సామాగ్రి అంతా పాడైపోయి కరెంటు లేక చీకట్లో మగ్గుతున్న తమకు మూడు రోజులు గడుస్తున్నప్పటికి చేయూత మాత్రం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ మాత్రం తాము చేయూతనిస్తామని చెప్పడం జరిగిందని, ఈ సహాయం ఏ మేరకు చేస్తారో ఎదురుచూస్తుంటామని గ్రామస్తులు తెలిపారు. రెండు నెలల క్రితం ప్రకృతి కన్నెర్ర చేయగా కుండపోత వర్షానికి చేతికి వచ్చిన పంట పూర్తిగా నేలపాలైందని అన్నారు.అప్పుడు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుపోయామన్నారు. రెండవ దఫాగా గాలిదుమారం దాడి చేసిందన్నారు.

## నేరాలు-దారుణాలు



## బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపిపి



నెక్కొండ, మే 22, ప్రభాతవార్త
మండలంలోని మడిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక కృషితో మడిపల్లి గ్రామం నుండి హరిచంద్రతండా వరకు బీటీ రోడ్డు మంజూరు కాగా అట్టి పనులను ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, జడ్పిటిసి సరోజహరికిషన్ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వాతి రమేష్, ఎంపిటిసి కవితగోపినాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు కిషన్‌నాయక్, వార్డు మెంబర్లు, పాపయ్య, భద్రు, వెంకన్న, జైపాల్, సొసైటి డైరెక్టర్ గోపి, గ్రామ పెద్దలు పూల్‌సింగ్, రవీందర్, శ్రీనివాస్, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు మరింత ఉన్నతిని సాధించాలి



నర్సంపేట, మే 22, ప్రభాతవార్త
క్రీడాకారులు మరింత ఉన్నతిని సాధించి నర్సంపేట నియోజకవర్గాన్ని ముందుంచాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. 15, 16, 17వ తేదీల్లో డివిజన్ స్థాయిలో గెలుపొంది జిల్లా స్థాయి ఆడుటకు ఎంపిక కాబడి వెళుతున్న క్రీడాకారులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అభినందించి జెండా ఊపి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు గెలుపొందిన జట్ల క్రీడాకారులు, పిఈటిలు, సంబంధితాధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

ఏటూర్‌నాగారం, మే 22, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాలలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయమని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. సోమవారం స్థానిక సమాజిక వైద్యశాలలో ప్రతిమ హస్పిటల్ వైద్య బృందం చే ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డా. అంజనేయగౌడ్ ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్, ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య, అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ అంకిత్‌లు హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ ప్రతిమ ఫౌండేషన్ ఈ బృహోత్తర కార్యక్రమాన్ని చేపట్టడం గ్రామీణ ప్రజలకు ఎంతగానో ఉపయోపగడుతుందని ఈ కార్యమాన్ని వజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రజల జీవన ప్రమాణాలలో ఈ వైద్య శిబిరం ఎంతో తోడ్పాటునిస్తుందని, ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్, డా. ప్రదీప్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ములుగు జిల్లాను దత్తత తీసుకోని మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఛీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్ డా. అవినాస్ తిప్పని, డా. ప్రదీప్, సామాజిక వైద్యశాల సూపరిండెంట్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**చిట్యాల, మే 22, ప్రభాతవార్త**

రైతులు ఉత్పత్తి చేసిన మక్కలను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకలించిన మద్దతు ధరను పొందాలని ఎంపిపి దావు వినోద, జెడ్పిటిసి గొర్రె సాగర్‌లు అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని వారు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులు ఉత్పత్తి చేసిన పంటలను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తుందని తెలిపారు. రైతులు మధ్య దళారుల మాటాలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో పర్యావరణ పరిరక్షణ ర్యాలీలో పాల్గోని పర్య వరణం పై అవగాహన కలి ్పంచారు.



కార్య క్రమంలో ఎంపిడివొ రామయ్య సర్పంచ్ పూర్ణ చందర్రావు ఎంపిటిసిలు కట్కూరి పద్మ నరేందర్ దెబ్బేట అనిల్, ఏటిఎం మంజుల మండల సమై క్య అధ్యక్షురాలు కొక్కల ఉమ సీసీ రమణాదేవి ఏఈఓ సన్ని ఐకెపి సిబ ్బంది పాల్గొన్నారు.






# పారదర్శకంగా పట్టాల పంపిణీ

## 1630 మంది పేద కార్మికులకు భూమి క్రమబద్ధీకరణ

**భూపాలపల్లి, మే22, ప్రభాతవార్త**

జిల్లాలోని నిరుపేద కార్మికులకు చిరకాల స్వప్నమైన భూ పట్టాల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించి అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్రవెంకటరమణారెడ్డి ప్రకటించారు. పట్టణంలోని మిని పంక్షన్‌హాల్‌లో సోమవారం సింగరేణి మిని పంక్షన్ హాల్‌లో జీవో నెంబర్ 76 కింద క్రమబద్ధీకరించిన భూమి పట్టాల కార్యక్రమంను కలెక్టర్, ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 76 ప్రకారం భూపాలపల్లి జిల్లాలో 1823 మంది ధరఖాస్తు చేసుకోగా క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం 1630 మంది అర్హులుగా గుర్తించామని, ఇందులో దారిద్ర్య రేఖకు దిగువన 789 మంది ఉండగా వారికి పూర్తిస్థాయిలో ఉచితంగా, 841 కుటుంబాలకు నామమాత్రపు రుసుముతో రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు పంపిణీచేస్తున్నామన్నారు. పట్టణంలో సింగరేణికి చెందిన సుభాస్‌కాలనీలో 32.37 ఎకరాలు, కృష్ణకాలనీ, యాదవకాలనీలో 35.19 ఎకరాలను క్రమబద్ధీకరణ చేసి పట్టాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, తహసీల్దార్ ఎండి ఇక్బాల్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కళ్లెపు శోభరఘుపతిరావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డివైఎస్ఓ బుర్ర సునిత తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ,పోలీస్ టాస్క్ ఫోర్స్,విజిలెన్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్**

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని సాయి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వ్యవసాయ, పోలీస్ టాస్క్ ఫోర్స్,విజిలెన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తన పురుగుల మందుల విక్రయదారులతో అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, తెలంగాణ రైతు రుణ విమోచన కార్పొరేషన్స్ చైర్మెన్స్ నాగుర్ల వెంకటేశ్వర్లు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రైతులు బాగుండాలి అని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రైతులకు నీరు అందిస్తున్నాం రైతులు గొప్పగా పంటలు పండించి తెలంగాణను అన్నపూర్ణగా మార్చుతున్నారని రైతులు బాగుంటెనే వారిపై ఆధారపడి ఫెర్టిలైజర్స్, సీడ్స్ వ్యాపారులు బాగుంటారు వ్యవసాయ రంగం అనేది చైన్ సిస్టమని ఒకరిపై ఒకరు ఆధారపడితేనే ఈ వ్యవస్థ నడుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.నకిలీ విత్తనాలు విక్రయించడం అనేది మంచిది కాదని దాని వల్ల రైతులు ఎంతో నష్టపోతారని ఫెర్టిలైజర్స్ మరియు షీడ్స్ వ్యాపారస్తులు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఎవరు కావాలని మోసం చేయరని తెలిసి తెలియక చేస్తే దానిని వేంటనే సరిదిద్దుకోవాలని కోరారు.రైతులను నష్టపరిచే పని ఎవరు చేసిన ఉపేక్షించేది లేదని పోలీస్,విజిలైన్స్ వ్యవసాయ అధికారలు సమన్వయంతో పని చేస్తూ ఫెర్టిలైజర్స్ సీడ్స్ వ్యాపారస్తుల సూచనలు చేస్తూ రైతులకు లాభం చేకూరే విధంగా తోడ్పాటు నందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్, విజిలెన్స్, వ్యవసాయ అధికారులు, ఫెర్టిలైజర్స్ సీడ్స్ అసోషియేషన్ పెద్దలు, వ్యాపారస్తులు హాజరయ్యారు.



# అనాధ పిల్లలను అక్కున చేర్చుకున్న ప్రొఫెసర్ జయశంకర్ పౌండేషన్ చైర్మన్

**చిట్యాల, మే 22, ప్రభాతవార్త**

మండలంలోని పాసిగడ్డ తండకు చెందిన నాలుగురు అనాధ పిల్లలను ప్రొఫెసర్ జయశంకర్ పౌండేషన్ చైర్మన్ ఐలి మారుతి అండగా నిలిచి అక్కున చేర్చుకున్నారు. పాసిగడ్డ తండకు చెందిన భూక్య వసంత సురేష్ దంపతులు గత రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆ దంపతుల పిల్లలు భూక్య తిరుపతి లక్‌పతి సంజన రాజ్‌కుమర్‌లు అనాధలుగా మారారు. గతంలో అప్పటి ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు వారికి అండగా నిలుస్తామని హామీలు ఇచ్చి మర్చిపోయారు. ఈ నేపధ్యంలో గత రెండు రోజుల క్రితం వీచిన గాలులకు అనాధ పిల్లలు నివాసముంటున్న రేకుల షెడ్డు ధ్వంసమై నిలువ నీడ లేకుండా పోయారు. ఈ విషయం లెలుసుకున్న ప్రెఫెసర్ జయశంకర్ పౌండేషన్ చైర్మన్ మారుతి ఇతర బాధ్యులు గ్రామాన్ని సందర్శించి పిల్లల స్థితిగతులను అడిగి తెలసుకున్నారు. రూ 5వేల తక్షణ అర్థిక సహాయం నిత్యవసర వస్తువులను పంపిణీ చేసి తమ దీతృత్వాన్ని చాటుకున్నారు. పిల్లల చదువుల ఖర్చులను సైతం భరిస్తామని భరోసా ఇచ్చారు. అలాగే పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ మౌనిక స్పందించి పిల్లలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఫౌండషన్ చైర్మన్ వెంట జిల్లా ఇన్చార్జ్ సాంబరాతి పోషన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రాజు, మండల ఇన్చార్జ్ లావుడ్య రాజు నాయక్, సభ్యులు, బోనాల మధు, మస్క శ ంకర్, చింతకింద రాజు, నాగరాజు, సంతోష్, మల్లిఖార్జున్, హరీష్ గ్రామస్తులు ఉన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

**-91 మందికి గాను రూ.91.10లక్షలు పంపిణీ**
**-నేటి వరకు 8314 చెక్కులకు గాను 78.21 కోట్ల పంపిణీ**
**-లబ్ధిదారులకు భోజనాలు వడ్డించి, వారితో కలిసి భోజనం చేసిన మంత్రి పువ్వాడ**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకం ద్వారా పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం నియోజవకర్గ పరిధిలోని ఖమ్మం కార్పొరేషన్ 83, రఘునాధపాలెం 8 మొత్తం మంజూరైన 91 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ.91.10లక్షల విలువగల చెక్కులను వీడీఓస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ పంపిణీ చేశారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. సోమవారం 91 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఇవ్వడం జరిగిందని, నేటి వరకు 8315 చెక్కులకు గాను రూ.78.21 కోట్లు అందజే యడం గర్వంగా ఉందన్నారు. ఇంత భారీ మొత్తంలో ఏ ప్రభుత్వం కూడా ఇవ్వలేదని స్ప ష్టం చేశారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు భోజనాలు వడ్డించారు. అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్‌డీఓ రవీంద్రనాథ్, తహసిల్దార్, కార్పొరేటర్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.




# యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మే22 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి సోమవారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో కేయూ పరిపాలన భవనం ముందు ధర్నా చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ కుమార్‌లోధ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12విశ్వ విద్యాలయాలలో పనిచేస్తున్న 1335మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2015సంవత్సరంలో యూనివర్శిటి కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు




కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు లెకర్చర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్‌డి.ప్రసాద్, యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు డా. వెంకటేశ్వర్లు, డాక్టర్ కె.మధుకర్‌రావు, డా.సంగీత్‌కుమార్, డా.శశిధర్, డా. బ్లెస్సీ, ప్రియాంక, మంజుల, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## వధువరులను ఆశీర్వదించిన ఉషాదయాకర్‌రావు

**రాయపర్తి, మే 22, ప్రభాతవార్త**
మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వల్లపు వెంకటేశ్వర్లు సమీపబంధువు బుద్ద చంద్రమౌళి కుమారుడు వెంకటేష్(ఎస్ఐ) పద్మ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఉషాదయాకర్‌రావు పాల్గొని వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ నాకిరెడ్డి రాజిరెడ్డి, ఉపసర్పంచ్ మంద సునీత యాకుబ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల వేళ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం

### సోషల్ మీడియా ఇంచార్జి అరూరి విశాల్

**మామునూర్ ప్రభాతవార్త మే 22:**
సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లడమే కాకుండా ప్రతిపక్షాల విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని వర్దన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ అరూరి విశాల్ సూచించారు. మామునూరు, నక్కల పల్లి, గ్రామ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, సోషల్ మీడియా బాద్యులతో గ్రామల వారీగా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులను సోషల్ మీడియా వేదికగా మరింత లోతుగా ప్రజల్లోకి తిసుకవెళ్లాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు వివరిస్తూ ప్రతిపక్షాల విమర్శలకు ఘాటుగా స్పందించాలని సూచించారు. పార్టీ బలోపేతానికి డివిజన్ల వారికీ చేపట్టాల్సిన చర్యలు, కార్యకర్తల సంక్షేమం, లీడర్లు కార్యర్తల మధ్య సమన్వయంతో పని చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముఖ్య నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ డీన్ ఆచార్య అమరవేణికి శుభాకాంక్షలు



**ఎడ్యుకేషన్ కేయూ, మే22 ప్రభాతవార్త :**
కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రొఫెసర్ పి.అమరవేణి డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్‌గా బాధ్యతలు తీసుకున్నందుకు గాను యూనివర్శిటీ పీజీ కళాశాల సుబేదారి అధ్యాపకులు అభినందనలు తెలియచేశారు. ప్రస్తుతం ఆచార్య అమరవేణి యూనివర్శిటీ పీజీ కళాశాల సుబేదారి ప్రిన్సిపాల్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డాక్టర్ ఓ.రవీందర్, డాక్టర్ గజ్జెల్ల మల్లేశ్, డాక్టర్ నరేందర్‌నాయక్, డాక్టర్ సరిత, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ యాకయ్య, డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ మురళి, డాక్టర్ శ్రీధర్, పూజిత, రాజేంద్రప్రసాద్, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దూరవిద్య కేంద్రంలో ఉద్యోగుల శ్రమదానం



**ఎడ్యుకేషన్ కేయూ, మే22 ప్రభాతవార్త :**
కేయూ దూరవిద్య కేంద్రంలో ఉద్యోగులు, అధ్యాపకులు సోమవారం శ్రమదానం చేశారు. దూరవిద్య పరిసర ప్రాంతాలన్నింటిని సిబ్బంది శుభ్రం చేశారు. ఈనెల 25నుంచి మూడురోజులపాటు కేయూలో న్యాక్ పర్యటనను పురస్కరించుకుని స్వచ్చందంగా అధ్యాపకులు ఉద్యోగులు దూరవిద్య కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ పి.కరుణాకర్‌రావు ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు.

## ఫెర్టిలైజర్ షాపులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**పర్వతగిరి, మే 22, ప్రభాతవార్త**
ఫెర్టిలైజర్, ఫెస్టిసైడ్ షాపులు ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ విత్తనాలు, పురుగు, ఎరువు మందులను రైతులకు విక్రయించాలని ఏడీఏ శ్రీదేవి, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అన్నారు. మండలంలోని వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి షాపులను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రైతులు వ్యవసాయ శాఖ సర్టిఫికేషన్ ఉన్న షాపుల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలు కొన్నప్పుడు విధిగా దాని యొక్క బిల్లును తీసుకోవాలని, లైసెన్స్ లేని షాపుల్లో గానీ, వ్యక్తుల వద్ద గానీ విత్తనాలు కొనుగోలు చేయకూడదని, ఒకవేళ ఎవరైనా గ్రామాల్లో విత్తనాలు విక్రయిస్తే వ్యవసాయ శాఖ



అధికారుల దృష్టికి తీసుకుకావాలని ఆమె సూచించారు. అలాగే అనంతరం షాపుల్లోని దృవీకరణ పత్రాలను, స్టాక్ రిజిస్టర్స్‌ని, బిల్‌బుక్స్‌ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి టివిఆర్ఆర్ ప్రశాంత్ కుమార్, ఏఈవో టి.శ్రీకాంత్, రవి, చందులాల్ మరియు షాపుల యాజమానులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, నగర మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్

**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్**
గ్రేటర్ వరంగల్ బల్దియా కమీషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన షేక్ రిజ్వానా భాషా వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, నగర మేయర్ గుండు సుధా రాణి క్యాంపు కార్యాలయంలో వారిని కలిసి పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వారు నగరంలో చెపట్టబడుతున్న కొన సాగుతున్న అభివృద్ధి పనుల గూర్చి చర్చించడం జరిగింది.





# ఢిల్లీలో పోరాడుతున్న రెజర్లకు న్యాయం చేయాలి

నర్సంపేట, మే 22, ప్రభాతవార్త

ఢిల్లీలో పోరాడుతున్న రెజర్లకు న్యాయం చేయాలని, ఎంపీ బ్రిజ్ భూషణ్‌ని తక్షణమే పదవి నుండి తొలగించి అరెస్ట్ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ డిమాండ్ చేశారు. సోమవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య నర్సంపేట పట్టణ ముఖ్య కార్య కర్తల సమావేశం జన్ను జమున అధ్యక్షతన ఎన్జీవోఎస్ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాగసుధ మాట్లాడుతూ డబ్ల్యూ ఎఫ్ఐ అధ్యక్షుడు మరియు బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌కి వ్యతిరేకంగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద రెజర్లు నిరసన తెలువుతున్నారని, డబ్ల్యూఎఫ్ ఐ ఛీఫ్‌తో పాటు అందులో పని చేస్తున్న మరికొందరు కోచులు తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించారని, ప్రముఖ మహిళా రెజర్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్న స్పందన లేదని, అంతర్జాతీయ పథకాలు సాధించి, దేశానికి గౌరవ ప్రతిష్టను తెచ్చి పెడుతున్న ఒలంపిక్ పతన విజేతలతో సహా మన అగ్రశ్రేణి క్రీడాకారులు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న కేంద్ర ప్రభుత్వం బిజెపి ఎంపీని రక్షించేందుకు ప్రయత్నం చేస్తుందని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నకినబోయిన భవాని, బోళ్ల హరిత, చొప్పరి పద్మ, గణిపాక బిందు, నాయకులు అరుణ, ఫాతిమా, హసీనా, భారతి, సరిత, నాగమణి, మణెమ్మ, శారద, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట వార్త

## గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పెద్ది



చెన్నారావుపేట, మే 22, ప్రభాతవార్త

బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంతోమంది గులాబీ దళంలో చేరడం రివాజుగా మారింది. కేసీఆర్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం అనేది నానుడిగా మారింది. అందుకే అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అవుతుందని జనం బలంగా నమ్ముతున్నారు. ఈ నమ్మకంతోనే తాజాగా భూక్య కిర్య చెరువుకొమ్ము తండ కాంగ్రెస్ నాయకుడు ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువాని కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు బోడ బద్దనాయక్, గుగులోతు లాలూనాయక్, సర్పంచ్ బోడ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ జీవవైవిధ్య పరిరక్షణ దినోత్సవం



నర్సంపేట, మే 22, ప్రభాతవార్త

అంతర్జాతీయ జీవవైవిధ్య పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బయోడైవర్సిటీ కమిటీ మరియు నర్సంపేటలోని స్వచ్ఛంద సంస్థల సమాఖ్యగారాల ఆధ్వర్యంలో జీవవైవిధ్య పరిరక్షణ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి సభాధ్యక్షులుగా ఛాయా స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి కోట డేవిడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా గుంటి రజిని కిషన్ విచ్చేసి మాట్లాబుతూ జీవవైవిధ్యం అనగా వివిధ రకాలైన మొక్కలు జంతుజాలం సూక్ష్మజీవులు మరి యు వాటి నిర్మాణంలో ప్రామాణిక పాత్ర పోషించు జన్యు సము దాయం, వాటి మనుగడకు ఆధార భూతమైన నర్యావరణ పరిరక్షణ అని అన్నారు. ఇంతటి ప్రాధాన్యనృత సంతరించుకున్న జీవవైవిధ్య పరిరక్షణకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని జీవ వైవిధ్యాన్ని కాపాడాలని పిలుపు నిచ్చారు. ప్రకృతిలో విష రసాయనాలను చాలా వరకు తగ్గిన్తేనే జీవ, వృక్ష జాతులు మను గడ సాధ్యమవుతుంద న్నారు. అనంతరం జీవ వైవిధ్య పరిరక్షణకు సంబంధించిన గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంసథల సమాఖ్య అధ్య క్షులు మరియు ప్రతిభ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వా హకులు బెజ్జంకి ప్రభాకర్, ఏఎస్ ఆర్ సేవా సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, బయోడైవర్సిటీ కమిటీ సభ్యులు ఉషా ఉదయ్‌సింగ్, గోగుల సృజనా రెడ్డి, స్వచ్ఛంధ సంస్థ సభ్యులు మరపెల్లి అశోక్, మంద ప్రసాద్, నాగరాజు, రజినీ, శేఖర్, రమేష్, నరసింహస్వామి పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట, మే 22, ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కోనాపురం గ్రామంలో మురారి కమలమ్మ 7 రోజుల క్రితం మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఒక కింట బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోనాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కల్లెపు రాజశేఖర్, ఉప సర్పంచ్ నరసింహ రాములు, మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు, సొసైటీ డైరెక్టర్ ఎడ్ల మంజుల నారాయణ రెడ్డి, వార్డ్ మెంబర్లు కల్లెపు శ్రీదేవి హరికృష్ణ, నందికొండ శోభ దేవేందర్ రెడ్డి, ఉప్పనూతల మానస లింగమూర్తి, చారిపురం మంజుల మల్లయ్య, జన్ను హైమా రాజశేఖర్, మాజీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటికొండ బ్రహ్మయ్య, పురం కొమురయ్య, కీసరి రమేష్, గడ్డం లింగయ్య, ఎడ్ల కోమారెడ్డిశ జంపాల శ్రీను, కల్లెపు ఎల్లగౌడ్, ఇందూర్ కొమురయ్య, జంగిల్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి



ఖానాపురం, మే 22, ప్రభాతవార్త

జాతీయ ఉద్యమ వీరుల స్ఫూర్తితో ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు సుంచు శ్రీశైలం అన్నారు. పివైఎల్ జూన్ 5,6 ఖమ్మంలో జరిగే తెలంగాణ రెండవ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ సోమవారం స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో పివైఎల్ వరంగల్ జిల్లా 6వ మహాసభ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు సుమన్ అధ్యక్షతన జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు సుంచు శ్రీశైలం మాట్లాడుతూ దేశాభివృద్ధిలో పురోగమనములోనూ యువశక్తి కీలకమైనది నేడు జనాభాలను యువశక్తి 60 కోట్లకు పైనే ఉంది. వారి శక్తి సామర్థ్యాలను వినియోగించుకోవడంలో పాలకులు, ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం చేస్తూ పాలకవర్గ విధానాల ఫలితంగా నిరుద్యోగ ఆవరించి దేశ యువతరాన్ని పట్టిపీడిస్తుంది. యువతరాన్ని దశ దిశా నిర్దేశం చేసి నిజమైన ప్రజాస్వాంబిక సామాజిక సంక్షేమ పాలన లేకపోవడం వలన లౌకిక ప్రజాస్వామిక ప్రజాతంత్ర విలువల పునాది మీద ఎదగాల్సిన యువత సంస్కృతి భూస్వామ్య సంస్కృతిక విలువల విషవలయంలో కొట్టుమిట్టాడుతున్నదన్నారు. ఆదేవిధంగా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఆబర్ల రాజన్న, జిల్లా నాయకులు గట్టి కృష్ణ, పిడిఎస్ జిల్లా నాయకులు గుర్రం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



దుగ్గొండి, మే 22, ప్రభాతవార్త

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకున్నవేళ. మండలంలోని వెంకటాపురం సాహితి ఉన్నత పాఠశాలలో 1999-2000లో పదో తరగతికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం నిర్వహించారు. 23 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ముందుగా చదువు చెప్పిన ఉపాధ్యాయులకు శాలువాలతో మెమెంటోలతో ఘనంగా సన్మానం చేశారు. ఒకరినొకరు ఆప్యాయతగా పలకరించుకొని ఆలింగనం చేసుకొని గతంలో జరిగిన వాటిని ఒకసారి నెమరు వేసుకున్నారు. చదువు నేర్పిన తరగతి గదులను మొత్తం తిరిగి గతంలో జరిగిన వాటిని ఒక్కసారి గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు వివిధ స్థాయిలో స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హింగ్యె బుజంగరావు, గీత, ఉపాధ్యాయులు, హింగోలి రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, అమరేందర్, ఇంద్రసేనారెడ్డి, సుదర్శన్, రాములు, అక్షయ, బాబురావు, తిరుపతి, భాస్కర్, విద్యార్థులు సంతోష్, ఇంద్రసేనా, యుగేందర్, రాజేందర్, చంద్రమోహన్, రమణాచారిలు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఇంటర్మీడియట్ అప్‌గ్రేడ్ చేయాలి

దుగ్గొండి, మే 22, ప్రభాతవార్త



మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ అప్‌గ్రేడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్‌ను ప్రవేశపెట్టి నిరుపేద విద్యార్థులను ఆదుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ లేకపోవడంతో చదువును మధ్యలోనే ఆపివేస్తున్నారన్నారు. ఇంటర్మీడియట్ విద్య కోసం నర్సంపేట వరంగల్, హన్మకొండకు పోలేక మధ్యంతరంలోనే ఆపివేస్తున్నారన్నారు. ఇంటర్మీడియట్ ఏర్పాటు చేసి విద్యార్థులను ఆదుకోవాలన్నారు.

# ములుగు వార్త

## ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

**పీఆర్సీ కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలి**

**ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్**

**ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్**





**ములుగు, మే 22, ప్రభాతవార్త :**

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు లేక ఐదు సంవత్సరాలుగా ఉపాధ్యాయులు తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురవుతున్నారని ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏళ్ల మధుసూదన్, శిరుప సతీష్ కుమార్‌లు ఆవేదన చెందారు. పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి అనేక రూపాల్లో మొర పెట్టుకున్నా పట్టించుకునే నాథుడే లేరన్నారు. బదిలీలు, పదోన్నతులపై హైకోర్టు విధించిన స్టే ఎతి_త్తివేతకు ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, పారిశుద్ధ్యం, ఏకరూప దుస్తులు వంటి బోధనేతర పనుల వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని వారు ఆవేదన చెందారు. పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని వెంటనే టీఆర్టీ నోటిఫికేషన్ జారీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రాల్లో మాదిరిగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు, వివిధ యాజమాన్యాల కింద పనిచేస్తున్న స్కూల్ అసిసె_ంట్ ఉపాధ్యాయులకు కళాశాలలో జూనియర్ లెక్చరర్ గా పదోన్నతులు కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం ఆలోచన చేయాలని వారు అన్నారు. పీఆర్సీ గడువు ముగుస్తున్నందున నూతన పీఆర్సీ కమిటీ ఏర్పాటు చేయాలని, ఇంటీరియం రిలీఫ్ మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## స్పోర్ట్ అథారిటీ చైర్మన్‌ను కలిసిన బాదం



**ములుగు, మే 22, ప్రభాతవార్త :**

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డా. అంజనేయ గౌడ్‌ను బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని హైస్కూల్‌లో సిఎం కప్ - 2023 జిల్లా స్థాయి క్రీడల పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరయ్యేందుకు వెళ్తున్న క్రమంలో ములుగు మండల కేంద్రంలోని ప్రేమ్ నగర్ గట్టమ్మ దేవాలయం వద్ద ఆయన స్వాగతం పలికి శాలువాతో సన్మానించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆయన వెంట ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, యువజన విభాగం ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ కోగిల మహేష్, మండల యువజన విభాగం అధ్యక్షులు బైకాని సాగర్, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ. యూనిస్, జాకారం సర్పంచ్ దాసరి రమేష్, మాదం సాగర్, బోల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

### గుడికుంట చెరువు శిఖం కబ్జాపై

# అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గ్రామస్థులు

**ములుగు, మే 22, ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గుడికుంట చెరువు కబ్జాకు గురవుతుందని, కబ్జా చేస్తున్న వ్యక్తుల నుండి కాపాడాలని జవహర్ నగర్ గ్రామస్థులు, ఆయకట్టు రైతులు సోమవారం ములుగు అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వై.వి గణేష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గత మూడు నెలల నుండి గుడికుంట చెరువు సర్వే నెంబర్ 159/ఆ లో హైదరాబాద్‌కు చెందిన లేతాకుల రఘుపతి రెడ్డి అనే వ్యక్తి అక్రమంగా రెవెన్యూ రికార్డుల్లో పేరు నమోదు చేసుకొని, ఈ భూమిని నేను కొన్నానని, కొందరు స్థానిక వ్యక్తుల సహకారంతో చెరువు శిఖంలో టిప్పర్ లారీలతో మట్టిని నింపి, బోర్ వేసే ప్రయత్నం చేయగా రైతులు అడ్డుకున్నారని తెలిపారు. ఈ విషయంపై రెవెన్యూ శాఖ, నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా వారు ఏప్రిల్ 4 వ తేదీన జాయింట్ సర్వే చేసి, రఘుపతి రెడ్డి కొనుగోలు చేసిన భూమి శిఖంలోనే ఉందని రెవెన్యూ శాఖ వారు నిర్ధారించి హద్దులు పాతి నీటిపారుదల శాఖకు అప్పగించారని వినతి పత్రంలో పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ వారు శిఖంలో హద్దుల వెంట ట్రెంచ్ ఏర్పాటు చేయకపోవడంతో తిరిగి గత ఐదు



రోజుల నుండి మళ్లీ ఆ స్థలంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారని వారు తెలిపారు. ఇది గమనించిన రైతులు తిరిగి ఐబి, రెవెన్యూ శాఖలను సంప్రదిస్తే ఒకరిపై చెప్పు కుంటూ మాట మార్చుతున్నారని రైతులు పేర్కొన్నారు. కబ్జా చేసిన వ్యక్తి నుండి జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న శిఖం భూమిని కాపాడి 450 ఎకరాలకు సాగునీరు అందించే గుడికుంట చెరువును కాపాడాలని రైతులు అడిషనల్ కలెక్టర్‌ను కోరారు.

# రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలో పాల్గొనాలి

**ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి**



**ములుగు, మే 22, ప్రభాతవార్త :**

రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలో యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఎన్ఎస్‌యుఐ ములుగు జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి పిలుపునిచ్చారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశం మేరకు, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూరు వెంకట్ సూచన మేరకు జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ కాంపిటేషన్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెపారు. జూన్ 2 వ తారీఖున ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. క్విజ్ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి లాప్ టాప్, రెండవ బహుమతి స్మార్ట్ ఫోన్, ముడవ బహుమతి టా య్బ్, అలాగే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 40 కన్సోలేషన్ బహుమతులు ఇస్తామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మహిళకి ఎలక్ట్రిక్ స్కూటీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పోటీలో పాల్గొనే వారు 7661889889 ఫోన్ నెంబర్‌కు సంప్రదించి తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు గొర్రె రాహుల్, నియోజకవర్గ అధికార ప్రతినిధి అంగోతు వంశీ, సర ్పంచ్ బద్రయ్య, ఎన్ఎస్‌యుఐ నాయకులు రెడ్డి శ్రీధర్, శీలం అభిరాం, బుస్స గణేశ్, శ్రీధర్, ఫణీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్షం రాజుకు అభినందనల వెల్లువ



**ములుగు, మే 22, ప్రభాతవార్త :**

సమగ్ర శిక్షలో ప్లానింగ్ కో ఆర్డినేటర్‌గా నియామకమైన అర్శం రాజు వెంకటాపూర్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జనగాం బాబురావు ఆధ్వర్యంలో సోమవారం ఉపాధ్యాయులు తన కార్యాలయంలో కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ కార ్యక్రమంలో కో ఆర్డినేటర్ సాంబయ్య, జిసిడిఓ రమాదేవి, డిసిఈబి అసిస్టెంట్ సెక్రటరీ యాసం విక్రమ్, ఎల్టా జిల్లా నాయకులు ఎమ్డీ. ఫిరోజ్, ఉపాధ్యాయులు అంబేద్కర్, రికార్డు అసిస్టెంట్ సత్యం, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ కరుణాకర్, సీఆర్పీ కుమార్ పాడియా, భరత్ తదితరులు

## శ్యామల్ నాయక్ కళాబృందాన్ని సన్మానించిన ముంజాల



**ములుగు, మే 22, ప్రభాతవార్త :**

రిటైర్డు ఉపాధ్యాయుడు పి. శ్యామల్ నాయక్ కళాబృందాన్ని ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి సోమవారం రిటైర్డు ఉద్యోగుల భవనంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యామల్ నాయక్ నిస్వార్థంగా నీతి నిజాయితీతో సొంత ఖర్చులతో ఏడు మండలాలు 70 రోజులు ఏజెన్సీ మారుమూల గ్రామాలలో కళాజాత బృందంచే ప్రజలలో మార్పు తీసుకురావడం కోసం కళాజాత నిర్వహించి ఓటుపై ప్రజలను చైతన్యం చేశారని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

# యువత క్రీడాస్ఫూర్తితో ముందుకు వెళ్లాలి

**-ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రాజయ్య**
**-సీఎం చాంపియన్‌షిప్‌ట్రోఫీ జిల్లాస్థాయి క్రీడాపోటీలు**

జనగామ టౌన్, మే22 ప్రభాతవార్త : జనగామ పట్టణంలోని ధర్మకంచ స్టేడియంలో ముఖ్యమంత్రి చాంపియన్‌షిప్ ట్రోఫీ, జిల్లాస్థాయి క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథులుగా జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, డీసీపీ సీతారాం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొన్న వారితో క్రీడా ప్రతిజ్ఞ చేయించి వాలీబాల్, కబడ్డీ, ఫుట్‌బాల్, బాక్సింగ్, రన్నింగ్, పోటీలను టాస్‌వేసి ప్రారంభించిన ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రాజయ్య, కలెక్టర్ శివలింగయ్య క్రీడాకారులతో కలిసి ఆటలు ఆడారు. ఈసందర్భంగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ యువత చెడుదారిలో నడవకుండా సన్మార్గంలో నడిచేవిధగా క్రీడలు దోహదపడుతాయని, క్రీడల్లో ప్రతిభ కనబరిచి తల్లిదండ్రుల పేరును, జిల్లా పేరును రాష్ట్రస్థాయిలో నిల్పాలన్నారు. ప్రస్తుతం యువత మొబైల్‌ఫోన్‌లకు ఆకర్షితులై చెడుమార్గాలను ఎంచుకుంటున్నారని, అవి పక్కనపెట్టి మంచిమార్గంలో నడవాలని విద్యార్థులకు సూచించారు. ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ యువత శారీరక, మానసికంగా ధృఢంగా ఉండడానికి సీఎం కప్పు ప్రవేశపెట్టి క్రీడాస్ఫూర్తిని పెంపొందించారని తెలిపారు. అనంతరం కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో యువత క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్రీడా ప్రాంగణాలు ఎంతో ఉపయోగ పడుతున్నాయని, యువత వాటి ద్వారా వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచారన్నారు. ఈనెల 15నుంచి 17వ తేదీ వరకు జరిగిన మండలస్థాయి చాంపిన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లాస్థాయికి ఎంపికచేయడం జరిగిందని అందులో 407మంది పురుష క్రీడాకారులు, 209మంది మహిళ క్రీడాకారులు ఉన్నారని తెలిపారు. వారు సోమవారం నుంచి 24వ తేదీ వరకు జరిగే జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ నబరిచి రాష్ట్రస్థాయికి వెళ్లాలని, రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి గెలుపొందాలి జిల్లాకు పేరుతేవాలని సూచించారు. మూడురోజుల పాటుజరిగే సీఎం కప్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకోసం భోజన వసతి, హాస్టల్, మెడికల్‌క్యాంపు తదితర సౌకర్యాలు కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి గోపాలరావు, ఆర్డీవో మధుమోహన్, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రజిత, జిల్లా అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# కేజీబీవీ, యూఆర్ఎస్ సమస్యలను పరిష్కరించాలి



జనగామ, మే22 ప్రభాతవార్త : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లాస్థాయి ధర్నా జనగామ కలెక్టర్ కార్యాలయం ఎదుట కేజీబీవీ కన్వీనర్ రజని అధ్యక్షతన జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంద్రశేఖర్‌రావు హాజరై మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా అరకొర వేతనాలతో, ఉద్యోగ భద్రత లేకుండా కేజీబీవీ, యుఆర్ఎస్‌లో ఉద్యోగులు పనిచేస్తున్నారని, ఏదో ఒక రోజు సర్వీస్ క్రమబద్ధీకరణ జరగక పోతుందా, స్కేల్ వేతనం పొందక పోతామా అనే ఉద్దేశంతో పనిచేస్తున్నా ప్రభుత్వం వైపు సానుకూలత లేకపోవడం, సీఎం హామీ మేరకు కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండరని అన్నారు. కానీ దాదాపు రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్నా ఈ ఉద్యోగుల పట్ల అమలు కాకపోవడం, మాటలకు చేతలకు తేడా ఉన్నట్లుగా కనిస్తున్నదని విమర్శించారు. ఆర్థికపరమైన సమస్యలు కానీ వాటికి కూడా పరిష్కారం చూపకుండా కాల యాపన చేస్తున్నారని, వీటి పరిష్కారం కోసం మూడు దశల పోరాటాలకు టీఎస్ యుటీఎఫ్ పిలుపునిచ్చిందని దానిలో భాగంగానే మొదటి దశ కార్యక్రమం జిల్లా కేంద్రాలలో చేశామని, రెండవ దశ పోరాటంలో భాగంగా జూన్ 1, 2వ తేదీలలో స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు విజ్ఞాపన పత్రాలు అందచేస్తామని, అప్పటికీ సమస్యలు పరిష్కారం కానిపక్షంలో మూడవ దశ పోరాటంలో భాగంగా జూన్ 8వ తేదీన హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించనున్నామని తెలిపారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు సిబ్బంది నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం డిమాండ్లతో కూడిన మెమోరాండంను కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మన్సూరికి అందచేయడం జరిగిందన్నారు. ధర్నాకు సంఘీభావంగా టీఎస్‌యుటీఎఫ్ జిల్లా స్థాయి నాయకులు కృష్ణ, బాబయ్య, కృష్ణమూరినత, కనకయ్య, రాజు, రమేష్, నర్సింహులు, ఉప్పలయ్య పాల్గొనగా, కార్యక్రమంలో కేజీబీవీ కన్వీనర్లు చైతన్య, ఎలిజబెత్, ఎస్ఓలు కృష్ణవేణి, రజిత, ప్రశాంతి, రమ, హేమలత, లక్ష్మీతోపాటు కేజీబీవీ, యుఆర్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యాన్ని సకాలంలో రైస్‌మిల్లర్లు దిగుమతి చేసుకోవాలి

రఘునాథపల్లి, మే22 ప్రభాతవార్త : రైతుల వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ, సొసైటీ ద్వారా కొనుగోలు చేసిన వరిధాన్యాన్ని రైస్‌మిల్లర్లు సకాలంలో దిగుమతి చేసుకోవాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ అన్నారు. సోమవారం మండలంలోని రూపా రైస్ మిల్లును అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంపించిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, రైతులను ఇబ్బందలు పెట్టవద్దని అన్నారు. ఈసందర్భంగా రైస్‌మిల్లర్లు మాట్లాడుతూ సొసైటీ ఐకేపీ ద్వారా వచ్చిన లారీలు తూకం ఇక్కడికి వచ్చే సరికి తగ్గుతుందని తెలిపారు. అలాంటి సందర్భంలో మిల్లర్లపై అధికారులు కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్‌వో రోజారాణి, తహసీల్దార్ అన్వర్, డీటీ శ్రీనివాస్, ఆర్ఐ బలరాం పాల్గొన్నారు.



# జనగామ వార్త

## మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ



పాలకుర్తి, మే22 ప్రభాతవార్త : మండలంలోని పెద్దతండా(బి) గ్రామపంచాయతీ (దుబ్బతండాలో) బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బానోతు బోడియా నాయక్ బమ్మెర గ్రామానికిచెందిన ఎల్లయ్యలు మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. సోమవారం బోడియా నాయక్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మృతుల కుటుంబాలను అన్నివిధాలుగా ఆదుకుంటానని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ప్రతీ కార్యకర్తకు తాను అండగా ఉంటానని వారి కష్టసుకాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, పెద్దతండ (బి) సర్పంచ్ జరుపుల మోజీ బాలునాయక్, వైస్ ఎంపీపీ శారద శంకరయ్య, ఎంపీటీసీ బానోతు చత్రునాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, ఉపసర్పంచ్ సుధాకర్, గోపి, సత్యనారాయణ, యాకయ్య పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు కొనసాగుతున్నాయి

స్టేషన్‌ఘన్‌పూర్, మే22 ప్రభాతవార్త : టీడీపీ సభ్యత్వాలు కొనసాగుతున్నాయని నియోజకవర్గ నాయకులు బైరపాక ప్రభాకర్ అన్నారు. సోమవారం డివిజన్‌కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ టీడీపీ గతంలో రాష్ట్రంలోని పార్లమెంట్, నియోజకవర్గాల్లో డిజిటల్ సభ్యత్వాలు చేయడం జరిగిందని, కొన్ని టెక్నికల్ ఇబ్బందుల వల్ల డిజిటల్ సభ్యత్వాలు పూర్తిస్థాయిలో చేయలేకపోయినందు వలన పెద్దలు తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ గ్రామ కమిటీ నుంచి రాష్ట్ర కమిటీ వరకు అన్ని పదవులను రద్దుచేయడం జరిగిందన్నారు. అనంతరం ఆయన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ అని పిలుపునివ్వారని సభ్యత్వాలు పూర్తిస్థాయిలో చేయడం కొరకు దానికి సంబంధించిన కరపత్రాలను మాన్యువల్‌గా సభ్యత్వ బుక్కులను తయారు చేయించి రాష్ట్రంలోని పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్యనాయకులకు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం సభ్యత్వకార్యక్రమాలు కొనసాగుతున్నాయని, సభ్యత్వాలు పూర్తయిన తరువాత పార్టీ కోసం పనిచేసే నాయకులకు బూత్‌స్థాయి నుంచి గ్రామ కమిటీ మండల కమిటీ జిల్లా పార్లమెంట్‌కమిటీలను రాష్ట్ర కమిటీలను పూర్తిస్థాయిలో ప్రకటిస్తామని తెలియచేయడం జరిగిందన్నారు. కొందరు సభ్యత్వ కార్యక్రమాలు పూర్తిచేయకుండా రద్దయిన కమిటీలు ఉన్నట్లుగా చూపిస్తు అనవసరమైన తీర్మానాలు చేస్తు పార్టీలైన్ దాటి మాట్లాడడం సరైందికాదన్నారు. నియోజకవర్గంలో సభ్యత్వ పునసనతకాలు ఎవరివద్ద ఎన్ని ఉన్నాయో అవిపూర్తిచేసి రాష్ట్ర కమిటీకి అందచేయాలని కోరారు. సమావేశంలో చొల్లేటి కృష్ణారెడ్డి, గుగులోతు మోహన్‌నాయక్, సిద్దిరాములు, మాదిరెడ్డి ధర్మారెడ్డి, జింక కుమారస్వామి, ప్రశాంత్, శ్రీనివాస్, హరీష్ పాల్గొన్నారు.

# డివిజన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం

**గడప గడపకు గులాబీజెండా**

**కార్యకర్తలకు కొండంత అండ**

**కార్యకర్తల ఎదుగుదల, పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేద్దాం**

**కేసీఆర్ నాయకత్వనా 3వ సారి అధికారం మనదే**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్, అధ్యక్షతతన ముందాడ భవన్‌లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమవేశానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో ఎన్నో పోరాటాలు, ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ సాధించుకున్నామని సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణ దిశగా ముందుకు సాగుతూ రెండు సార్లు అద్భుతమైన పాలన అందించామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేసి పార్టీ భలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ప్రతి కార్యకర్త కాలనీలో ఉన్న సమస్యల పట్ల అవగాహనతో ఉండి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, లీడర్లు, కార్యకర్తల మధ్య సమన్వయం, కార్యకర్తలు ఆర్థికంగా ఎదగడానికి కావాల్సిన తోడ్పాటుపై కార్యకర్తలను ఒక్కొక్కరికి అడిగి తెలుసుకున్నారు. ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటామని ప్రభుత్వ పథకాలైన దళితబంధు, డబుల్‌బెడ్ రూమ్స్ ఇతర పథకాలలో నిరుపేద కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలందరు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ప్రతిపక్షాలు చేసే కుట్రలు చేదించడంలో ముందుండాలని ఎమ్మెల్యే సూచించారు. జీవో 58, 59 అమలుకైఊ ప్రతి గుడిసెవాసుల కాలనీలో సమావేశం ఏర్పాటు చేసి వారి వాడల్లో తన స్వంత ఖర్చుతో మీ సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేసి గుడిసెవాసుల పట్టాల కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి కార్యకర్త బాధను అవసరాన్ని తెలుసుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసుకున్నామని రాజకీయాలు పక్కనబెట్టి నియోజక ప్రజల ఎదుగుదలకు తోడ్పాటును అందించడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నారని అందుకే 3800 కోట్లు కేటాయించి మన నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకుంటున్నామని అహర్నిషలు శ్రమించి మన నియోజకవర్గంలోని కలెక్టర్‌ట్‌ని అజంజాహి మిల్స్‌కి తెచ్చామని ఎమ్మెల్యే తెలిపారు. 1100 వందల కోట్లతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నామన్నారు. మంచి వైద్యం మనకు అందుబాటులో ఉంటుందని అదే హాస్పిటల్‌లో రెండు వేల ఉద్యోగాలు మన బిడ్డలకు దొరుకుతాయని ఎమ్మెల్యే అన్నారు. ఓరుగల్లు ప్రజల చిరకాల వాంచ బస్‌స్టేషన్ 75 కోట్లతో నిర్మించబోతున్నామని 5 కోట్లతో మహిళా కార్మిక భవనం, మోడ్రన్ కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్, మాంసహారానికి ప్రత్యేక మార్కెట్లు నిర్మించుకుంటున్నామన్నారు. నియోజకవర్గంలోని వరద ముప్పు నివారించడానికి అంఢర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్విస్తున్నామని, ఇప్పటికి వాడ వాడన సీసీ రోడ్లు, పూర్తి చేసి అద్భుతంగా మార్చుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గత పాలకులు ఈ నియోజకవర్గాన్ని కార్మికులు దొరికే కర్మాఖగా వాడుకున్నారు. తప్ప ప్రజల ఎదుగుదలకు ఏ మాత్రం సహకరించలేదని ఎమ్మెల్యే అన్నారు. అంతే కాకుండా పోటి పరీక్షలకు పేదపిల్లలు అర్హత సాధించాలని 11 రోజుల పాటు కోచింగ్ సెంటర్, మెటీరియల్ భోజనం ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఇంత గొప్పగా ఆలోచించి ప్రజల మేలుకొని పనిచేస్తున్నామని తానెప్పుడు నిఖార్సుగా ప్రజలకోసమే నిలబడుతామని ఎమ్మెల్యే అన్నారు. బిజెపి పార్టీ నుండి పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతాకుల అనిల్, మాజీ మార్కెట్ చైర్మన్ టి.రమేష్‌బాబు, జడ్ఆర్సీ మెంబర్ చింతాకుల సునీల్, మాజీ కార్పొరేటర్ జారతి, రమేష్, డివిజన్ అధ్యక్షులు పోలెపాక యాకుబ్, జారతి, శ్రీనివాస్, పోలెపాక విజయ్, రజిత, లక్ష్మి, శైలజ, పాపయ్య, రాజు, రవి, నర్సింగరావు, ఎలకంటి సతీష్, మనిదీప్, నిఖిల్ మల్లెషం, పరమేశ్వర్, ముజాహిద్దున్, శ్రీకాంత్, సూరయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ వార్త

## అకాల వర్షానికి నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలి

**కూలిన ఇండ్ల స్థలంలో డబుల్ రూమ్స్ నిర్వహించాలి**

**తాత్కాలిక చర్యలతో పాటు నిత్యావసర సహాయం అందించాలి**

**వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు**



**వరంగల్ ప్రభాతవార్త మే 22:**
అకాల వర్షం గాలి వానలతో ఇండ్లు కూలిపోయిన నిరుపేదలందరికీ నష్టపరిహారం చెల్లించి డబుల్ బెడ్రూంలు కేటాయించాలని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం వరంగల్ తూర్పులో గాలి వానకు కూలిపోయి గాయాల పాలైన కుటుంబాలను ఇండ్లను బిజెపి శ్రేణులతో కలిసి పర్యటించారు. అనంతరం సతీష్ బాబు మాట్లాడుతూ వర్షానికి నగరంలోని పలు ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదల ఇండ్ల పై కప్పులు, రేకులు గాలికి కొట్టుకుపోయి, మరి కొన్నిచోట్ల సిమెంటు రేకులు కూలీ గాయాల పాలయ్యారు. నరుపేదలు నివసించే ప్రాంతాలలో అకాల వర్షాల వల్ల గతంలో పంటలు నష్టం జరిగి పరిస్థితి చూశాము, ఇప్పుడు ఇంటి పై కప్పులు రేకులు కూలీ నష్టపోయిన పరిస్థుతులు చూస్తున్నాం అని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉండబడే వీరందరూ ప్రతి రోజు పొట్ట కూటి కోసం పని చేసుకునే కార్మికులని, ఈ విపత్తు కారణంగా ఇండ్లు కూలడం భాధాకరమని ఇదేవిధంగా పలు ప్రాంతాలలో కూడా చాలామందికి దెబ్బలు తగిలి గాయాల పాలయ్యారని అన్నారు. ముఖ్యంగా దళితవాడల్లో తిరిగిన తర్వాత అరులైన వారందరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అప్లికేషన్లు పెట్లుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇస్తామన్న డబుల్ బెడ్ రూమ్ వస్తాయన్న నమ్మకం పెట్టుకుని రేకుల కిందనే జీవనం సాగిస్తున్న కారణంగా ఈరోజు ఇలా నష్టపోయారని దినికంతటికి ప్రభుత్వమే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వీటినన్ని పరిగణలోకి తీసుకొని వీళ్ళందరికీ తక్షణ నష్టపరిహారం చెల్లించి వెంటనే డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 19వ డినిజన్ అధ్యక్షులు బొడ్డు రాకేష్, శక్తి కేంద్రం ఇంచార్జ్ నాగరాజు, నాయకులు రఘునాథ్ రెడ్డి, మార్టిన్ లూథర్, మాదాసు రాజు, పుప్పాల రాజేందర్, ఒంటెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఓక కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి

**మృత్యువులోనూ వీడని సోదర బంధం**

**ఒకరు రైల్వే ట్రైనీ టీసీ, మరోకరు సాఫ్ట్ వేర్**

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 22:**
ఎల్కతుర్తి బావుపెట్ సమీపంలో హసన్‌పర్తి మండలంలోని అనంతసాగర్ క్రాస్ వద్ద సోమవారం తెల్లవారు జామున కరీంనగర్ రూట్లో వెల్తున్న లారీ డీకొని ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలియచేస్తున్నారు. వారిలో ఒకరు శివరాం (24) రైల్వే ట్రికెట్ కలెక్టర్ కాగా రెండో వ్యక్తి హరికృష్ణ (23) సాఫ్ట్ వేర్. ఇద్దరు అన్నదమ్ములు కావడంతో బిడ్డలను కోల్పోయిన ఆ తల్లిదండ్రుల ఆర్తనాదాలు స్థానికులను కన్నీరు పర్యంతం చేశాయి. ఘటన స్థలానికి చేరుకున్న ఎల్కతుర్తి ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, ఎస్సై పరమేష్, హసన్ పర్తి ఎస్సై దేశిని విజయ్ కుమార్ పోలీసు సిబ్బంది పరిశీలించారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పోలీసుల అధ్వర్యంలో గుర్తించేందుకు చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న సీసీ టీవీ పుటేజిని పరిశీలించారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం కందుగులకు చెందిన ఇద్దరు కుమాదులను కష్టపడి పెద్ద చదువులు చదివించి ప్రయోజకులను చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు వారిద్దరూ ప్రయోజకులుగా ఎదగడంతో గ్రామంలో ఆ కుటుంబానికి మంచి పేరుంది. ఇక త్వరలోనే ఇద్దరికీ పెల్లి చేద్దామనుకున్న వారి ఆశలు అడియాశలుగానే మిగిలాయి. సోమవారం శివరాం, హరికృష్ణలు హైదరాబాద్ లో కొలువులో చేరడానికి కందుగుల నుంచి తెల్లవారు జామున 5 గంటలకు తమ ద్విచక్రవాహనం హైదరాబాద్ బయలుదేరారు. మార్గమధ్యలో అనంతసాగర్ క్రాసు రోడ్డు వద్ద మరోవాహన్నా క్రాస్ చేస్తున్న సమయములో ద్విచక్రవాహనాన్ని వేగంగా ఢీ కొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం మార్చురీకి తరలించారు. అనంతరం మృతుల తండ్రి మనోహర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ కడారి రమ, ఎంపీటీసీ రజిత**

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 22:**
మండలంలోని ఇంద్రనగర్ లో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కడారి రమ ఎంపిటిసి రజిత ఎంపీడీవో తూర్పాటి సునీత ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలింగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమం ఒక అ మూల్యమైన కార్యక్రమం గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా హైమద్ జిపేద్, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## నిర్దేశిత గడువులోగా సమస్యలను పరిష్కరించాలి

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
ప్రజావాణిలో స్వీకరించిన సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని జీడబ్ల్యూఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం జీడబ్ల్యూ ఎంసీ కౌన్సిల్‌హాల్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో నగరవాసుల నుండి ఆయన వినతులు స్వీకరించారు. ప్రజావాణికి వచ్చే దివ్యంగుల సౌకర్యార్థం కార్యాలయంలో వెంటనే వీల్ చైర్ ఏర్పాటు చేయాలని కమీషనర్ అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ విభాగం 31, పన్నుల విభాగం 8, ఇంజనీరింగ్ విభాగం 14, పబ్లిక్ హెల్త్, శానిటేషన్ విభాగము 6, వాటర్ సప్లయ్, విద్యుత్ విభాగము 6 మొత్తం 65 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో కొన్నింటిని సత్వరమే పరిష్కరించడం జరిగిందని అలాగే వివిధ వింగ్‌లకు చెందిన సంబంధిత అధికారులకు సత్వర పరిష్కారానికి సిఫార్సులు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్‌యాదవ్, ఇంచార్జి అదనపు కమీషనర్ అనిస్‌ఉర్‌రషీద్, ఎస్ఈలు ప్రవీణ్‌చంద్ర, కృష్ణరావు, సిపి వెంకన్న, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేష్, సిహెచ్‌వో శ్రీనివాసరావు, డిప్యూటి కమీషనర్‌లు జోనా, శ్రీనివాస్‌రెడ్డి, బయాలజిస్టు మాధవరెడ్డి, అన్ని వింగ్‌ల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### అనాథ శవానికి

# అంత్యక్రియలు నిర్వహించిన సర్వ్ పీపుల్స్ స్వచ్ఛంధ సంస్థ

**జమ్మికుంట, ప్రభాత వార్త:** సమస్య ఏదైనా సంఘటన ఏదైనా వారికి సేవ చేయడమే సర్వ్ పీపుల్స్ స్వచ్ఛంధ సంస్థ లక్ష్యంగా పనిచేస్తుంది. జమ్మికుంట పట్టణంలో గత మూడు రోజుల క్రితం రైల్వే స్టేషన్ లో ఒక గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందగా సోమవారం ఆ మృతదేహానికి సర్వ్ పీపుల్స్ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు రాసమల్ల శేఖర్ అంత్యక్రియలు నిర్వహించారు. జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ అనాధ శవం కనబడిన తన సొంత అంబులెన్స్ లో తీసుకెళ్ళి వారి దహన సంస్కారాలు చేయడంలో రాసమల్ల శేఖర్ ముందు వరుసలో ఉంటారు. తాను పేద కుటుంబంలో పుట్టినప్పటికి ప్రజా సేవా చేయాలన్న సంకల్పంతో తనకున్న శక్తి మేరకు అనాథలకు అన్నదానం చేయడం రోడ్లపై గాయపడ్డ వ్యక్తులను తన అంబులెన్స్ ద్వారా ఉచితంగా సేవలదించడం ఆయన గొప్పతనానికి నిదర్శనం అని పలువురు కొనియాడుతున్నారు. అయిన వాళ్ళు కాదనుకున్న ఈ రోజుల్లో ఏ బంధం సంబంధం లేని వ్యక్తులను ఏదైనా జరిగితే వెంటనే స్పందించే మంచి మనసున్న వ్యక్తిగా పలువురు చేత ప్రశంసలు అందుకుంటూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పట్టణ వాసులు అంటున్నారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ.... తనకున్న శక్తి మేరకు అనాధలకు, అనాధ శవాలకు సేవ చేసుకుంటున్నారని దాతలు ఎవరైనా సహకరిస్తే భవిష్యత్తులో మరిన్ని స్వచ్ఛంధ కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సేవ సంస్థ ఫౌండర్ రాసమల్ల శేఖర్, సభ్యులు రచ్చ రవి, కృష్ణ, ఎస్.కె సలీం, పిట్టల సత్యానంద్, కైలాసకోటి శివ, తపాల వంశీ తదితరులు ఉన్నారు.



## బీరప్ప దేవాలయానికి బోరు మోటర్ కు జడ్పీ నిధుల ప్రొసిడింగ్ ఇచ్చిన జడ్పిటిసి



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని రంగమ్మపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న బీరప్ప స్వామి కళ్యాణోత్స వానికి జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప గుడికి లక్ష ఐదువేల రూపాయలతో మంచి నీరు, బోర్, మోటార్ కోసమై కరీంనగర్ జడ్పి నిధుల నుండి ప్రొసిడింగ్ పత్రాన్ని రంగమ్మ పల్లె గ్రామ ప్రజలకు అందజేస్తున్నామని ఆయన అన్నారు. నేను అడగగానే నిధులు మంజూరు చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామ దేవతల పట్ల సిఎం కేసీఆర్ మంచి అవగాహన ఉందని ఆయన గ్రామాలు బాగుంటేనే రాష్ట్రాలు బాగుంటాయని నమ్మే మొదటి వ్యక్తిని అన్నారు. కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప స్వామి ఉత్సవాలను రంగమ్మపల్లి గ్రామ స్తులు ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ ఉత్సవాలను చూస్తుంటే మేడారం జాతర గుర్తుకు వస్తుందని గ్రామస్థుల ఐక్యత సంతోషాన్నిస్తుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గుడి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మారంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** గౌడ కులస్తులు ఎంతో పవిత్రంగా పూజించే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామంలో ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా సోమవారం మాలధారణ, అభిషేకం, జల బిందెల కార్యక్రమం అంగరంగ వైభవంగా గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గీత కార్మికులు తెల్లని వస్త్రాలు ధరించి తలపైన జలబిందెలతో ఆలయంలోకి వెళ్ళి శ్రీ కంఠమహేశ్వర, సురమాంబ దేవి, మైసమ్మ తల్లి ప్రతిష్ఠ విగ్రహాలకు జలాభిషేకం చేశారు. ఇందులో భాగంగా గౌడశెట్టి పూజారులు దారి వెంట పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు చేసి వారు చేసిన నృత్యాలు గ్రామస్థులను ఆకట్టుకున్నాయి. మహిళలందరూ మంగళహారతులతో ఆలయానికి చేరుకుని గౌరీ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం గౌడ కులస్తులు కొందరు మాలధారణ స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులైన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొంగోని వీరన్న గౌడ్, గౌడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పైడిపల్లి ఆనందం గౌడ్, గౌడ సంఘం కమిటి మెంబర్స్ బొంగోని శ్రీనివాస్ గౌడ్, పైడిపల్లి పెద్ద భీమయ్య గౌడ్, బుర్ర సంపత్ గౌడ్, పైడిపల్లి మల్లిఖార్జున్ గౌడ్, మండ ఎల్లయ్య గౌడ్ తో పాటు గౌడ కులస్తులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయితికి నిధులు ఇవ్వండి సార్లు

**- మోకరిల్లి వేడుకున్న వెంకటయ్యపల్లి సర్పంచ్ మేఘరాజు**



**గంగాధర ప్రభాతవార్త:** గంగాధర మండలంలోని ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో గ్రామ పంచాయితి బిల్లులు రావడం లేదని వెంటనే నిధులు ఇవ్వాలంటూ వెంకటయపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ మేఘరాజు అధికారులను వేడుకున్నాడు. అధికారులను గ్రామానికి రెండో సిఎ, ఉపాధిహామిలో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్డు, నిర్మాణం జరిగిన గతంలో బారీ వర్షాలకు కూలిపోవడంతో పున: నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు. నిర్మాణం చేసిన దానికి ఇప్పటి వరకు రికార్డు చేయడం లేదని అన్నారు. గతంలో వర్షాలకు వాగులో ఉన్న మంచినీటి పైపులైను కొట్టుకపోవడంతో స్పెషల్ ఫండ్ ఇవ్వాలని అసంపూర్తిగా నిర్మాణం ఉన్న అదనపు తరగతి గదికి నిదులు ఇవ్వాలని సమావేశంలో అధికారులను ప్రజా ప్రతినిధులను మోకాళ్లపై ఉండి వేడుకోవడం జరిగిందని తెలిపారు.

# పారిశుద్ధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి




**రామడుగు ప్రభాతవార్త:** రామడుగు గ్రామాన్ని పారిశుద్ధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దడంలో పాలకవర్గ పనితీరు పట్ల గ్రామీణ అభివృద్ధి శాఖ హైద్రాబాద్ కమీషనర్ విజయరావు సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల పారిశుద్ధ్యాన్ని మెరుగు పర్చడంలో బాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 లో చేపట్టిన స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌ను పర్యవేక్షించడానికి కమీషనర్ విజయరావు రామడుగు గ్రామంలో పర్యటించి చెత్త నిర్వహణ మురికి నీటి నిర్వహణ, గ్రామ పారిశుద్ధ్య సెగ్రిగేషన్ షెడ్డు వినియోగం, నర్సరీ వైకుంఠదామాలను పరిశీలించారు. గ్రామ పారిశుద్ధ్యాన్ని సుస్థిరంగా కాపాడాలని మిగితా గ్రామాలు పోటీపడే విధంగా వాన నర్సరి బాగుందని అన్నారు. సేంద్రీయ ఎరువు బ్రాండ్‌గా తయారు చేసి ఇస్తున్నారని ప్రజల ద్వారా తెల్సుకుని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పిఒ హరికిషన్, స్వచ్ఛభారత్ కో ఆర్డినేటర్ రమేష్, ఎంపిడిఒ భాస్కర్‌రావు, ఎంపిఒ రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్, యూనిసెఫ్ క్లస్టర్ తాళ్ల వెంకటేష్, పంచాయితి కార్యదర్శి రేవంత్ రెడ్డి, మండల అధికారులు గ్రామ పంచాయితి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ పై పచ్చిరొట్ట, జీలుగా, జనుము విత్తనాలు

**మల్యాల, ప్రభాత వార్త:** రాబోయే వానాకాలం 2023 సీజన్ కు గాను మల్యాల మండలంలో పచ్చిరొట్ట ఎరువులు అయిన జీలుగ, జనుము విత్తనములు 65 శాతం సబ్సిడీతో అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తెలిపారు. జీలుగ 30 కిలోల బ్యాగ్ రూ. 843, జనుము 40 కిలోల బ్యాగ్ రూ. 1225 లకు అందజేయనున్నట్లు తెలిపారు. విత్తనాలు ప్రాథమిక వ్యవసాయ కో ఆపరేటివ్ సొసైటిలు మల్యాల, పోతారం, నూకపల్లి, తక్కళ్ళపల్లి, అగ్రోస్ మల్యాల, డిసిఎంఎస్ మల్యాల 1, డిసిఎంఎస్ మల్యాల 2, డిసిఎంఎస్ మద్దుట్ల నందు జీలుగా బస్తాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు సమర్పించి పొందగలరని ఆయన కోరారు.

## పాత్రికేయుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మండల వార్త విలేకరి మిడిదొడ్డి పరశురామ్ తల్లి లక్ష్మి నర్సమ్మ (87) గురువారం మృతి చెందగా సమాచారం అందుకున్న ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవా రెడ్డి లు ఆ గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# మారపాక రవి ఆధ్వర్యంలో జీపీకార్మికులకు దుస్తుల పంపిణీ

స్టేషన్‌ఘన్‌పూర్, మే22 ప్రభాతవార్త : ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ప్రధాన అనుచరుడు జనగామ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్, జడ్పీటీసీ మారపాక రవి జన్మదినం సందర్భంగా డివిజన్‌కేంద్రంలోని మా గార్డెన్ మారపాక రవి సొంత ఖర్చులతో సోమవారం ఏర్పాటు చేసిన పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ముందుగా ఎమ్మెల్యే రాజయ్య రవితో కేక్ కట్‌చేయించి శాలువాతో సన్మానించి ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రవి తన తోబుట్టువు లాంటివాడని కేటీఆర్‌కు తాను దగ్గరైతే తనకు మారపాక రవి దగ్గరన్నారు. ఇటీవల అనారోగ్యం పాలై ఆస్పత్రిలో చికిత్స పొంది ఆరోగ్యంగా తిరిగి వచ్చి రాగానే జన్మదిన వేడుకలు మండలంలోని 186మంది పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈసందర్భంగా రవిని దళితబంధు నియోజకవర్గ కన్వీనర్‌గా ప్రకటించారు. అనంతరం రవి మాట్లాడుతూ తనకు ఎమ్మెల్యే రాజయ్య ఆదర్శమని, రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేను లక్ష మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తానన్నారు. కరోనా కాలంలో తమ ప్రాణాలుసైతం లెక్కచేయకుండా మురికి కాలువలు



శుభ్రం చేసి గ్రామాల్లో చెత్తాచెదారం లేకుండా చేసి గ్రామ ప్రజల ప్రాణాలు కాపాడిన పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేయడం తనకు సంతృప్తినిచ్చిందన్నారు. అనంతరం వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి ఎమ్మెల్యేను, మారపాక రవిని గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, రడపాక సుదర్శన్, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సర్పంచ్ టి.సురేష్‌కుమార్, గోవింద్ ఆనందం, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గుర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## కలెక్టర్ కార్యాలయంను దిగ్బంధించిన గొల్లకురుమలు



జనగామ, మే22 ప్రభాతవార్త : జనగామ జిల్లా గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేశారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోటె దేవేందర్, సాదం రమేష్ పాల్గొని తెలంగాణ ప్రభుత్వం గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టారని, కానీ ఇచ్చిన హామీలు అమలు పరచడంలో ప్రభుత్వం గొల్లకురుమలపై సవితి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత నెలరోజుల నుంచి జిల్లాలోని మంత్రులకు, ఎమ్మెల్యేలకు, పశుసంవర్ధక శాఖ అధికారులకు విన్నవించినా ఎలాంటి మార్పులు రాలేదని అందుకే ఈరోజు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. వారం రోజులలో కలెక్టర్‌కు ఇచ్చిన డిమాండ్లు గొర్రెలకు బదులుగా మునుగోడు తరహాలో నగదు బదిలీ ఇవ్వాలని, గొర్రెల కాపరి చనిపోతే పదిలక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, గొర్రెలకు బీమాపథకం ప్రవేశపెట్టాలని, 18సంవత్సరాలు నిండిన ప్రతీ గొల్లకురుమ యువతకు సొసైటీలో సభ్యత్వం ఇవ్వాలని, గొర్రెలకు ప్రతీ గ్రామంలో సామూహిక షెడ్స్ నిర్మాణం చేపట్టాలని, డీడీలు కట్టిన వారికి వెంట వెంటనే గొర్రెల పంపిణీ చేయాలని, కుల ధ్రువీకరణ పత్రాలు సొసైటీ అధ్యక్షులు చేస్తే అనుమతి ఇవ్వాలని, గతంలో ఈలాబ్ ఎంట్రీలో తప్పిపోయిన వారిపేర్లను చేర్చాలని, 50ఏళ్లు నిండిన ప్రతీ గొల్లకురుమలకు నెలకు రూ.3వేలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల జూన్ మొదటి వారంలో సెక్రటరియేట్ కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు గుండా వెంకటయ్య, ఎక్కలరాజబీరయ్య, కన్నెబోయిన బాలరాజు, రమేష్, బూమాండ్ల కుమారస్వామి, వేల్పుల రాజు, పులిగిల్లరాజు, గద్దరాజు, కత్తుల రాజు, కుమారస్వామి, ఆవుల ప్రభాకర్, కర్రె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అగ్రికల్చర్ డైరెక్టర్‌ను కలిసిన మార్కెట్ చైర్మన్ బాల్దెసిద్దిలింగం



ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ : జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ డైరెక్టర్ లక్ష్మీబాయిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ వ్యవసాయ మార్కెట్‌కు సంబంధించిన పెండింగ్ పనులు, కొత్త అభివృద్ధి పనుల మంజూరుకోసం తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ డైరెక్టర్ లక్ష్మీబాయిని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించినట్లు తెలిపారు. ఈసందర్భంగా లక్ష్మీబాయి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్‌కు పూర్తిస్థాయి సెక్రటరీని నియమించాలని అభ్యర్థించినట్లు సిద్దిలింగం తెలిపారు.

## ఐఎన్‌టీయుసీ 327రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నీలం ఐలేష్

స్టేషన్‌ఘన్‌పూర్, మే22 ప్రభాతవార్త :



విద్యుత్ కార్మికసంస్థ ఆధ్వర్యంలో ఐఎన్‌టీయుసీ 327యూనియన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నీలం ఐలేష్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఐఎన్‌టీయుసీ రాష్ట్ర నాయకులు సిహెచ్.నరేందర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు ఒడ్డెపెల్లి యాదగిరి, కార్యదర్శి బి.రాజ్‌కుమార్, సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి, వీరాంజనేయులు డివిజన్ నాయకులు గబ్బెట సుధాకర్, శ్రీధర్, ఫయాజ్‌లు మల్లేశ్‌ను గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా సోమవారం ఐలేష్ మాట్లాడుతూ తాను ప్రస్తుతం జనగామ జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నానని, రాష్ట్ర వర్కింగన ప్రెసిడెంట్‌గా ఎన్నుకోవడం వలన తనపై మరిన్ని బాధ్యతలు పెరిగాయన్నారు. యూనియన్ బలోపేతానికి కృషిచేస్తానని తన నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గాలి వాన బాధితులకు అండగా ఉంటాం

గోవిందరావుపేట ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీలలో గాలివాన ప్రభావం వల్ల నష్టపోయిన వారందరికీ అండగా ఉండి ఆదుకుంటామని ఎంపీపీ శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాపాయిపల్లి, సంద్రగూడెం, బాలాజీనగర్, దుంపలగూడెం గ్రామాలలో గాలివానకు సర్వం కోల్పోయిన కుటుంబాలను టిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. అదేరియా పడొద్దు అన్ని చెప్పి మనో ధైర్యాన్ని కల్పించడం జరిగింది. వెంటనే రెవెన్యూ అదికారులను పిలిపించి బాధితులకి పునరావాసం కోసం తక్షణ సహాయం అందజేయాలని కోరారు. రెవెన్యూ అధికారులకు, బాధితులకు త్వరలోనే నష్టపరిహారం అందే విధంగా చూడాలని సూచన చేశారు. బిఆర్ఎస్ పార్టీ తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇన్చార్జి మినిస్టర్ సత్యవతి రాథోడ్ దృష్టికి జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్‌తో కలిసి మినిస్టర్ దృష్టికి తీసుకువెళ్తామని ప్రభుత్వం నుంచి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని మండల అధ్యక్షులు సూరపనేని సాయికుమార్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, పృథ్వీరాజ్, ఉట్ల గోవిందరావుపేట మీడియా కన్వీనర్, పసర కార్యదర్శి లౌడియా గణేష్ లాల్, సీనియర్ నాయకులు గొల్లల నర్సిరెడ్డి, పాపయ్య, పల్లె సర్పంచ్ రాకేష్, బాలాజీ నగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు మాలోత్ గాంధీ, ఫణి కుమార్, సారయ్య, జె.ప్రతాప్, సీనియర్ నాయకులు ఎన్.సమ్మక్క, బుచ్చిరెడ్డి, సాయిబాబా, పి.వెంకటేశ్వరరావు, పోతురాజు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులలో నేను సైతం అంటూ సర్పంచ్



స్టేషన్‌ఘన్‌పూర్, మే22 ప్రభాతవార్త : రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో పారిశుధ్య పనులలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 23వరకు వారం రోజలపాటు స్పెషల్‌డ్రైవ్ చేపట్టడం జరిగింది. అందులో భాగంగా సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని రెండవ వార్డులో జీపీ సిబ్బంది మురుగు కాలువలను, రోడ్లను శుభ్రం చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ గోవిందు ఆనందం నేనుసైతం అంటూ చీపురుతో చెత్తను ఊడ్చి పారిశుధ్య కార్మికులలో జోష్‌ను నింపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతీ ఒక్కరు వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. అదేవిధంగా మురుగు కాలువలలో చెత్తాచెదారం వేయవద్దని, చెత్తడబ్బాలలో వేయాలని సూచించారు. మనం వాడుకున్న నీటిని వృధాగా పోకుండా ప్రతీ ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, ఉపసర్పంచ్ ముక్కెర మహేందర్, కారోబార్ కుమారస్వామి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పకడ్బందీగా జిల్లా స్థాయి సీఎం కప్ నిర్వహణ

## పోటీలను ప్రారంభించిన ఎంఎల్ఎ, జిల్లా కలెక్టర్



భూపాలపల్లి, మే22, ప్రభాతవార్త

పకడ్బందీగా సీఎం కప్ 2023 జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించటం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా వెల్లడించారు. సోమవారం పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో మూడు రోజుల పాటు జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల పట్ల యువతకు ఆసక్తి పెంచటం కోసం ప్రభుత్వం యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో మే 15 నుండి 17 వరకు మండలాల పరిధిలో నిర్వహించిన అనంతరం జిల్లా స్థాయిలో 22 నుండి మూడు రోజులు పాటు నిర్వహిస్తామన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని, అందులో పతకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. జిల్లా స్థాయిలో అదనంగా బ్యాడ్మింటన్, రెజ్లింగ్, బాక్సింగ్, స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్ పోటీలతో పాటు ఇతర 11 రకాల క్రీడా పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. జిల్లాలోని చిట్యాల, కాటారం మండలాల్లో మిని స్టేడియం నిర్మాణంకు అనువైన స్థలం గుర్తించామని, త్వరలో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కళ్లెపు శోభరఘుపతిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జడ్పీ సీఈఓ విజయలక్ష్మీ, డివైఎస్ఓ బుర్ర సునిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్‌బాబుకు ఘన సన్మానం

మహాముత్తారం, మే22, ప్రభాతవార్త



కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించటంలో కృషిచేసిన ఏఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనుకొండ వెంకట్‌రెడ్డి సోమవారం శాలువా కప్పి సన్మానం చేశారు. సోమవారం హృదయ పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానం చేశారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన డీపీఓ

మొగుళ్లపల్లి, మే22, ప్రభాతవార్త



మండలంలోని పిడిసిల్ల గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను సోమవారం జిల్లా పంచాయతి అధికారి ఆశాలత ఆకస్మీకంగా తనిఖీ చేశారు. శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా గ్రామంలో చేపడుతున్న శానిటేషన్, పల్లె ప్రకృతి వనం, నర్సరీ తదితర ప్రాంతాల్లో చేపడుతున్న పనులను పరిశీలన చేశారు. డీపీఓ వెంట గ్రామ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్‌రెడ్డి, పంచాయతి కార్యదర్శి శ్రీకాంత్, ఎంపిఓ వినోద్, ఏపిఓ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాదివస్‌లో వినతుల స్వీకరణ

భూపాలపల్లి, మే22, ప్రభాతవార్త

పోలీస్‌స్టేషన్‌కు సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమంకు వచ్చిన 16 ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ సురేందర్‌రెడ్డి వారికి సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, అలాగే పోలీసులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, సంఘ విద్రోహక చర్యలకు పాల్పడే వారి సమాచారం పోలీసులకు తెలియ పరచాలని ఎస్పీ కోరారు.

## ప్రజావాణిలో వినతులు స్వీకరణ

భూపాలపల్లి, మే22, ప్రభాతవార్త



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 32 ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుటకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఆశాలత పాల్గొన్నారు.



## ఏఐటియుసి ఆధ్వర్యంలో సంబరాలు

భూపాలపల్లి, మే22, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. 11వ వేతన ఒప్పందం మెరుగైనది సాధించినందున గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డిప్యూటి జనరల్ సెక్రటరి కొరిమి రాజ్‌కుమార్, ఫిట్ సెక్రటరి దోర్నాల తిరుపతి, నాయకులు నవీన్‌కుమార్, తిరుపతి, రాంబాబు, నాగేంద్రబాబు, రాజు, నవీన్, రాజేందర్, సంపత్, రాజయ్య, వీరన్న, సమ్మిరెడ్డి, చంద్రయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలు అమ్మితే చర్యలు

మొగుళ్లపల్లి, మే22, ప్రభాతవార్త



ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి పింగిలి సురేందర్‌రెడ్డి, ఎస్ఐ జాడి శ్రీధర్ వ్యాపారస్తులకు సూచించారు. మండల కేంద్రంలో సోమవారం రైతు వేదికలో విత్తన, ఎరువులు, పురుగు మందుల చట్టాలపై విక్రయదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ అసోసియేషన్ నాయకులు ఏలేటి నర్సిహారెడ్డి, టి బాపురావు, వ్యవసాయ విస్తరణ అధికారులు జ్యోత్స్న, నాగరాజు, ప్రవలిక తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్‌గా బడితెల సమ్మయ్య

భూపాలపల్లి, మే22, ప్రభాతవార్త



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్‌గా బడితెల సమ్మయ్య ను నియమించినట్లు ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ కెంగర్ల మల్లయ్య సోమవారం ప్రకటించారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రకటించారు. భూపాలపల్లి ఏరియాలో టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్‌గా పనిచేసిన కొక్కుల తిరుపతి అకాల మరణంతో ఏరియాకు సమర్థవంతమైన నాయకత్వం కరువైందని, దీంతో గత కొంత కాలంగా ఫిట్ కమిటీల నిర్ణయం తీసుకొని బ్రాంచీ వైస్ ప్రసిడెంట్‌గా బడితెల సమ్మయ్యను ఎంపిక చేయటం జరిగిందని వెల్లడించారు. కాగా బడితెల సమ్మయ్యను వైస్ ప్రసిడెంట్‌గా నియమించటం పట్ల పలు గనులకు చెందిన ఫిట్ కార్యదర్శులు, ఇతర నాయకులు హర్షం ప్రకటించారు.

# ప్రజలను మోసం చేస్తున్న మెడికల్‌షాప్ యజమానులు

మహబూబాబాద్, మే22, (ప్రభాతవార్త

జిల్లాకేంద్రంలోని పలు మెడికల్ షాప్‌ల యజమానులు నాణ్యత లేని మందులను విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మట్టూరి నాగేశ్వర్‌రావు సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో ధరఖాస్తు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మెడికల్ షాప్‌లలో పనిచేసేవారు ఫార్మాసిస్టులు లేరన్నారు. కొనుగోలు చేసిన మందులకు బిల్లులు కూడా ఇవ్వడంలేదని ఆరోపించారు. యజమానులు ప్రభగండ మార్కెట్ మందులు యదేచ్ఛగా విక్రయాలు చేస్తున్నారన్నారు. ఇట్టి మెడికల్ షాప్‌ల నియంత్రణకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని వాపోయారు. నెలనెల మెడికల్ షాప్‌ల వద్ద నుండి రాజు అనే మధ్యవర్తి ద్వారా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మమూల్లు వసూలు చేస్తుందని మెడికల్ షాప్‌ల యజమానులే అంటున్నారన్నారు. నాసిరకమైన మందులను విక్రయిస్తూ ప్రజల ప్రణాలతో చెలగాటం



ఆడుతున్నారని దాంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని విమర్శించారు. రాజు అనే మధ్యవర్తి హోల్‌సెల్ లైసెన్స్ తీసుకొని దాంట్లో ఎలాంటి స్టాక్ లేకుండా దాదాపు 10సంవత్సరాల నుండి ఎలాంటి లావాదేవిలు చూపకుండా లైసెన్స్‌ను కొనసాగిస్తున్నాడన్నారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఇన్ని సంవత్సరాల నుండి స్టాక్ లేకుండా ఎలా లైసెన్స్ రెన్యూవల్ చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దాన్ని అడ్డం పెట్టుకొని మెడికల్‌షాప్‌ల వారిపై జులుం చేస్తూ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పేరు చెపుతూ రిజిస్టర్ లేని చిట్టిల దందా కొనసాగిస్తున్నాడన్నారు. రాజుకు చిట్టిలో చేరకుంటే డ్రగ్‌ఇన్‌స్పెక్టర్‌కు చెప్పి ఆ మెడికల్‌షాప్‌పై దాడులు చేపిస్తున్నాడని మెడికల్‌షాప్ యజమానులు చెపుతున్నారు. ప్రతినెలా మెడికల్ షాప్‌ల వద్ద రాజు అనే వ్యక్తి లక్షల్లో మామూళ్ళ వసూలు చేసి ఇస్తున్నాడు. జనరిక్ మందులకు ఎమ్మార్పి రేటుకే మందులను విక్రయిస్తున్నారు. జనరిక్ కొన్ని కంపెనీల మందులపై దాదాపు 50శాతం, 60శాతం, 70శాతం ఉంటే ఆ శాతాన్ని కట్‌చేయకుండా ఉన్న ఎమ్మార్పి ధరకే విక్రయిస్తున్నాడని ఆరోపిస్తున్నారు. లైసెన్స్ తీసుకోవాలంటే కొన్ని నిబంధనలు తప్పనిసరి అవసరం. షాప్‌కు వెడల్పు 10, పొడవు 12, ఎక్స్‌పెరి అయిన మందులు ఉంచడానికి ఒక బాక్సు కూడా ఉండాలి. అవేవి లేకున్నా కొన్ని మెడికల్‌షాప్‌లకు లైసెన్స్‌లు ఎలా ఇచ్చారని అన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ప్రతాప్

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్

బిజెపికి రాజీనామా చేసిన ముల్లంగి ప్రతాప్‌రెడ్డి సోమవారం కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ముల్లంగి ప్రతాప్‌రెడ్డి గతంలో కాంగ్రెస్‌పార్టీలో కొనసాగి అటుతర్వాత ఆ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. మరల బిజెపికి రాజీనామా చేసి తటస్థంగా ఉన్న ప్రతాప్‌రెడ్డి ఇటీవల పిసిసి అధ్యక్షుడు గతంలో కాంగ్రెస్‌లో ఉండి బిఆర్‌ఎస్, బిజెపిలో చేరిన నాయకులు తిరిగి తమ మాతృసంస్థలోకి రావాలని ఇటీవల పిలుపు ఇవ్వడంతో అందుకు అనుకూలంగా స్పందించిన ప్రతాప్‌రెడ్డి సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ప్రతాప్‌రెడ్డి మహబూబాబాద్ జిల్లా మాజీ జాతీయ బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు, తెలంగాణ రాష్ట్ర బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెలక్షన్ కమిటీ చైర్మన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. పట్టణంలో ప్రతాప్‌రెడ్డికి బలమైన వర్గం ఉంది. ఈయన చేరికతో కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కావడానికి తోడ్పాటు జరుగుతుంది. పిసిసి పిలుపుమేరకే తాను కాంగ్రెస్‌లో చేరినట్లు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ చేరిక సమయంలో కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్ ఆదివాసి జాతీయ వైస్‌చైర్మన్, ఎస్టి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు



బెల్లయ్యనాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, డోర్నకల్ నియోజకవర్గ నాయకులు రాంచంద్రునాయక్, నెహ్రూనాయక్, బయ్యారం సొసైటి సభ్యుడు జులకంటి సీతారామిరెడ్డి, సోషల్‌మీడియా రాష్ట్ర కార్యదర్శి అంబాల శివకుమార్ తదితరులు ఉన్నారు

# గుడిసెలు కూల్చడం కాదు.. గృహాలు నిర్మించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గృహాలు నిర్మించాల్సింది పోయి వారు వేసుకున్న గుడిసెలను కూల్చడం బాధాకరం అని మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి, సిపియం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్యలు అన్నారు. సోమవారం గుడిసెవాసులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కలెక్టరేట్ సమీపంలో 255సర్వే నెంబర్ భూమిలో సుమారు 50ఎకరాల్లో 2వేల మంది పేదలు వేసుకున్న గుడిసెలను రెవిన్యూ, పోలీస్, మున్సిపల్ అధికారులు అమానుషంగా కూల్చివేయడం బాధాకరం అన్నారు. కేంద్రంలో ఎన్నికల ముందు నరేంద్రమోడి ఇచ్చిన ఏ ఒక్క




హామిని నెరవేర్చలేదన్నారు. అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో బ్లాక్ మనీ వెనక్కి తీసుకొస్తానని ప్రతి ఒక్కరి అకౌంట్‌లో 15లక్షలు వేస్తానని ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు పేదలందరికి డబుల్‌బెడ్‌రూంలు ఇస్తానని చెప్పి హామిని నెరవేర్చలేదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ భూమిలో లక్షమంది నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారన్నారు. మహబూబాబాద్‌లో 255సర్వే నెంబర్‌లో 170ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. గత మూడు నెలలుగా ఎండనకా వాననకా దళితులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు రోడ్డు, నీళ్ల లేకున్నా నివసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల దాడులను గుడిసెవాసులు విరోచితంగా ఎదుర్కొన్నారన్నారు. గుడిసెలను తొలగిస్తే మళ్లీ వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిజి నర్సింహారావు, సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సూర్నపు సోమయ్య, బానోత్ వెంకన్న, సమ్మెట రాజమౌళి, తోట శ్రీను, యాకయ్య, లక్ష్మణ్, గుడిసెవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో సూడిగేదె మృతి

మరిపెడ, మే22, (ప్రభాతవార్త

విద్యుదాఘాతంతో సూడిగేదె మృతిచెందిన సంఘటన మరిపెడ మండలం మూలమర్రితండ గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మూలమర్రి తండాకు చెందిన భూక్య అనసూర్య-పాపలకు చెందిన సూడిగేదె మేత మేయడానికి తండాశివారు పచ్చిక బైళ్లకు వెళ్లింది. శనివారం రాత్రి వీచిన గాలివాన బీభత్సానికి అక్కడ స్థంభాల మధ్య విద్యుత్ తీగ తెగిపడి ఉంది. ఈ క్రమంలో గడ్డిమేస్తున్న గేదె విద్యుత్ తీగకు తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. గేదె విలువ సుమారు 80వేలు ఉంటుందని బాధితురాలు అనసూర్య బోరున విలపిస్తూ చెప్పింది. ప్రభుత్వం ఆదుకొని సహాయం చేయాలని బాధిత రైతు భూక్య అనసూర్య-పాప వేడుకుంటున్నారు.



## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన



టేకులపల్లి, (ప్రభాతవార్త:

మండలంలోని కోయగూడెం,రావులపాడులో గ్రామంలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై జిల్లా హార్టికల్చర్ అధికారి మరియన్న రైతులకు సోమవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయిల్‌ఫామ్ పంట ద్వారా రైతులకు ఎకరాకు 50 మొక్కలు రాయితీపై ప్రభుత్వం ఇస్తుందన్నారు.ఆయిల్‌ఫామ్ సాగు విధాన డైరీలను జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పార్కింగ్ పనుల పరిశీలన



మహబూబాబాద్, మే22, (ప్రభాతవార్త

మున్సిపాలిటి కార్యాలయం వద్ద జరుగుతున్న పనులను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి కమిషనర్ ప్రసన్నరాణితో కలిసి సోమవారం పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట పార్కింగ్ షెడ్ కొరకు ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వివిధ పనుల నిమిత్తం మున్సిపాలిటి కార్యాలయానికి వచ్చే ప్రజలకు వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు పార్కింగ్ షెడ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా చూడాలన్నారు. పార్కింగ్ పనులను సకాలంలో పూర్తిచేసి అందించాలని కాంట్రాక్టర్‌లకు సూచించారు. వారి వెంట మున్సిపల్ డిఈ ఉపేందర్, కాంట్రాక్టర్‌లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పర్వతారోహకునికి మరో మైలురాయి

మరిపెడ, మే22, (ప్రభాతవార్త



మండలంలోని ఉల్లెపల్లి గ్రామ శివారు భూక్య తండా గ్రామపంచాయతీకి చెందిన భూక్య జ్యోతి, రాంమూర్తిల కుమారుడు భూక్య యశ్వంత్‌నాయక్ మరో మైలురాయిని చేరుకొని ప్రజల చేత జేజేలు పలికించుకున్నాడు. ఇప్పటికే ప్రపంచంలో పేరుగాంచిన సౌత్ఆఫ్రికాలోని కిలిమంజారో, రష్యాలోని ఎల్బ్రస్, యూరప్‌లోని యానం, దేశంలోని ఖర్దింగ్లా పర్వతంలాంటి ఎముకలు కొరికే మంచుకొండలను అగ్నిపర్వతాలను సైతం అదిరోహించి దేశకీర్తిని ప్రపంచ నలుమూలలకు చాటాడు. అదేవిధంగా ఈ నెల 12న ఎవరెస్టు బేస్‌క్యాంపుకు వెళ్లడం మొదలుపెట్టి మైనస్ 10డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతల్లో ట్రెకింగ్‌చేసి 9రోజుల ప్రయాణంలో చేరుకున్నాడు. అక్కడకు చేరుకొని జాతీయ జెండాను ఎగురవేసి మన ఖ్యాతిని ప్రపంచానికి చాటాడు. దీంతో మండల ప్రజలతోపాటు భూక్యతండా గిరిజనులు ఆనందపడుతూ కుటుంబ సభ్యులు, స్నేహితులు యశ్వంత్‌కు అభినందనల వర్షం కురిపిస్తున్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

కురవి, మే22, (ప్రభాతవార్త



ఆరుగాలం కష్టించి పంటలు పండించే రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని మహబూబాబాద్ రూరల్ సిఐ రమేష్ అన్నారు. సోమవారం కురవి రైతు వేదికలో విత్తన డీలర్ల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. రైతులకు కల్తీలేని విత్తనాలు అందించాలన్నారు. విక్రయించిన విత్తనాలకు బిల్లులు ఇవ్వాలన్నారు. విత్తనాలు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం మండలకేంద్రంలోని పలు ఎరువుల దుకాణాల్లో ఎస్సై రాము మండల వ్యవసాయ అధికారి మంజుఖాన్‌తో కలిసి తనిఖీలు చేపట్టారు. రికార్డులను పరిశీలించారు. వారి వెంట ఏఈవో రమేష్ తదితరులు ఉన్నారు.

## గృహ నిర్మాణ రుణ వడ్డీ రియంబర్స్‌మెంట్‌ను సద్వినియోగం చేసుకోండి : జీఎం

ఇల్లెందు, (ప్రభాతవార్త :

ఇల్లెందు ఏరియాలో వివిధ గనులు, విభాగాలలో పనిచేసే ఉద్యోగులు గృహ నిర్మాణ రుణ వడ్డీ రియంబర్స్‌మెంట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు కోరారు. సోమవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 31 వరకు తమ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# డోర్నకల్‌లో బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

దంతాలపల్లి, మే 22, ప్రభాతవార్త



రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని దంతాలపల్లితోపాటు రామవరం, తూర్పు తండాల్లో సోమవారం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో గత 10సంవత్సరాల నుండి రోడ్లు, త్రాగునీటి సమస్య, నిరుపేదలకు పక్కా ఇళ్లు, ఆసరా పెన్షన్‌లు, కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా అందిస్తునామన్నారు. అందుకు ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆదరించాలని కోరారు. ండలకేంద్రంలోని కోఆపరేటివ్‌గోదాం, శివాలయం నుండి కొమ్ములవంచకు వెళ్లే రోడ్డు, ప్రభుత్వ పాఠశాలల భవనాలు, అంతర్గాత రోడ్లు, బ్రహ్మంగారి కాలనీ నుండి గున్నెపల్లి వెళ్లే రోడ్డు తదితర అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ వైస్‌చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిపి ఓలాద్రి ఉమమల్లారెడ్డి, ఎంపిడివో విజయలక్ష్మి, ఎంపివో పాషా, డిఈ రాంరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు, కోపరేటివ్ చైర్మన్ సంపెట రాము, మార్కెట్ డైరెక్టర్ కిషోర్‌కుమార్, అంకం సోమేశ్వర్, సర్పంచ్‌లు సారంగపాణి, వినోద, వెంకన్ననాయక్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగ మండల కంద్రంలోని బ్రహ్మంగారి కాలనీలో త్రాగునీరు రావడంలేదని ఎమ్మెల్యే ఎదుట మహిళలు గగ్గోలు పెట్టగా డీఈతో మాట్లాడి మూడు రోజుల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వారికి హామి ఇచ్చారు.

## ఆయిల్‌ఫామ్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

తొర్రూరు రూరల్, మే 22, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆయిల్‌ఫామ్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఫామాయిల్ రైతు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, తొర్రూరు ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్యలు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం అగ్రికల్చర్, హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరి రఘునందన్‌రావును కలసి వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ.. రైతులు ఫామాయిల్‌పంటపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ఆయిల్‌ఫామ్ ఫ్రూట్ రైతులకు గిట్టుబాటుధర కోసం రూ.13,800 నుండి 16వేలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచర్ల కృష్ణారెడ్డి, సురేందర్‌రెడ్డి, రామచంద్రప్రసాద్, స్వామి, సోమిరెడ్డిలు ఉన్నారు.

## వికసించిన మతసామరస్యం...

**భారత దేశం విభిన్న మతాల కలయిక. భిన్నత్వంలో ఏకత్వం... ఏకత్వంలో భిన్నత్వం అనేది భారత్‌కు మాత్రం సొంతం. హిందూ ముస్లిం భాయీ... భాయీ... నినాదం భారత్‌లో అణువణువు వినిపిస్తుంది. ఇటువంటి అరుదైన, అద్భుతమైన సందర్భాలు ఇక్కడ ఎన్నో కనిపిస్తాయి. కానీ ఒకరి మతాల పద్ధతులు... మరికొరికి పూర్తిగా తెలియవు. కానీ మనస్సులు మాత్రం కలిసే ఉంటాయి. అదే మత సామరస్యం అంటే. దీనికి నిలువెత్తు నిదర్శనంగా యైటింక్లయిన్‌కాలనీలో ఒక సంఘటన కనిపించింది.**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన మూల విరాట్ పునఃప్రతిష్టలో భాగంగా అయ్యప్ప మాల ధారణ దీక్ష నిర్వహించిన అయ్యప్ప స్వాములకు, భక్తులకు బిక్ష నిర్వహించి, అందరికీ ఆదర్శంగా, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాడు ముస్లిం సోదరుడు ఎస్‌కె.ఖరీం (గోరేభాయ్). ఆలయ ప్రధాన మూల విరాట్ పునః ప్రతిష్టలో భాగంగా అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్యన్న దానం జరుగుతున్న సంద ర్భంగా అయ్యప్ప స్వాములకు సోమవారం ఎస్‌కె.ఖరీం బిక్ష నిర్వహించారు. స్వయంగా అయ్యప్ప స్వాములకు వడ్డించి, తాను కూడా బిక్షలో పాల్గొని మతసామరస్యాన్ని చాటి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. పరస్పరం మతాలను గౌరవించు కోవాలనే ఉద్దేశ్యంతో ఎస్‌కె.ఖరీం బిక్షను నిర్వహించడం పట్ల పలువురు ఎస్‌కె.ఖరీంను అభినందంచడంతోపాటు ఆనం దం వ్యక్తం చేశారు. బిక్ష నిర్వహించిన ముస్లిం సోదరుడు ఎస్‌కె.ఖరీంను ఆలయ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్ అభినందించారు.

## కబడ్డీ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

ఇనుగుర్తి, మే 22, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొంటున్న ఇనుగుర్తి మండల టీం సభ్యులుగా మండల స్థాయిలో ఎంపికై, ఈ నెల 22న జిల్లా స్థాయిలో పాల్గొనే వారికి ఇనుగుర్తి వాసి ఖమ్మంలో లారీ ట్రాన్సుపోర్టు నిర్వాహాకులు రూ.10వేల విలువైన కబడ్డీ క్రీడ దుస్తులను ఇనుగుర్తి పిఈటి కొమ్ము రాజేందర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు బూర రాజేష్, తమ్మడపల్లి భరత్, సందీప్, కళ్యాణ్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలపై యువకుల దాడి

**ఫర్నిచర్ ధ్వంసం....ఒకరికి గాయాలు**

**నాలుగురి అరెస్టు....రిమాండ్‌కు తరలింపు**

**వివరాలు వెల్లడించిన సీఐ పోన్నమనేని రంజిత్ రావు.**

మల్హారావు ప్రభాతవార్త

మద్యం దుకాణాల్లో మద్యం కోనుగోలు చేసి డబ్బులు అడిగితే రౌడిల్లా రెచ్చిపోయి మద్యం దుకాణాల పై దాడి చేసి హల్చల్ చేసిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. సోమవారం కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో కాటారం సిఐ పొన్నమనేని రంజిత్‌రావు విలేఖరుల సమావేశం నిర్వహించి నిందితుల అరెస్టు వివరాలను వెల్లండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాటారం మండలంలోని గంగారం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న వెంకటేశ్వర మద్యం దుకాణంలో కాటారం మండలానికి చెందిన సుమన్, ఏడుకొండలు శ్రీహరి దామోదర్ అనే నాలుగురు వ్యక్తులు మద్యం కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా మద్యం దుకాణం పై సిబ్బంది పై దాడి చేసి ఫర్నిచర్‌ను ధ్వంసం చేసినట్లు తెలిపారు. అనంతరం కొయ్యూరు శ్రీనివాస్ వైన్స్ వద్దకు చేరుకుని 12 బీర్లు కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా దాడికి తెగబడ్డారు. వైన్స్‌లో పని చేస్తు సాగర్ రాజేంద ప్రసాద్‌లు దాడి నుంచి తప్పించుకోగా దనంజయ్ అనే వ్యక్తికి తీవ్ర రక్త గాయలైనట్లుగా తెలిపారు. మద్యం మత్తులో రౌడిల్లా ప్రవర్తించిన నాలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని పలు సెక్షన్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లుగా పోలీసులు తెలిపారు. వారి వెంట కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ కాటారం ఎస్సై చంద్రగిరి శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## ఘనంగా భాగ్యరెడ్డివర్మ జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త :

తెలుగు రాష్ట్రాల దళిత ఉధ్యమాలకు ఆధ్యుడు భాగ్యరెడ్డివర్మ 135వ జయంతి వేడుకలను సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో పాటి రాజం విగ్రహం ముందు భాగ్యరెడ్డి చిత్రపటానికి పూల మాలలువేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలుగు రాష్ట్రాలకు భాగ్యరెడ్డి చేసిన సేవలను కొనియాడారు.

# తొర్రూరు వార్త

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు

నెల్లికుదురు, మే 22, ప్రభాతవార్త



నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్, మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని లక్ష్మి ఫర్టిలైజర్సు వేముల బాబ్జీ విత్తన విక్రయ దుఖానంలో పోలీస్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....రైతులకు విత్తనాలు విక్రయించిన వెంటనే తగిన రశీదు ఇవ్వాలని, రశీదు లేకుండా ఏలాంటి విత్తనాలు విక్రయించరాదని సూచించారు. ఫర్టిలైజర్స్ నిర్వహాకులు నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని, నఖిలీ విత్తనాలు విక్రయిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ముదిరాజ్‌ల ఆత్మబంధువు కేసీఆర్

తొర్రూరు రూరల్, మే 22, ప్రభాతవార్త



ముదిరాజ్‌ల బాధలు తీర్చి సిఎం కేసీఆర్ వారి ఆత్మబంధువయ్యారని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి, కేసముద్రం వ్యవసాయ మార్కెటన చైర్మన్ నీలం దుర్గేష్, జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్‌ముదిరాజ్‌లు అన్నారు. రాష్ట్ర ఫిషరిస్ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమితులైన పిట్టల రవీందర్‌ముదిరాజ్ ప్రమాణ స్వీకారానికి సోమవారం డివిజన్‌కేంద్రం నుండి జిల్లా నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలోని ప్రతి ముదిరాజ్‌బిడ్డ సంతోషంగా ఉండాలన్నదే కేసీఆర్ తపన అని ఉమ్మడిరాష్ట్రంలో అనేక ఇబ్బందులు పడ్డ ముదిరాజ్‌లు బిఆర్ఎస్ పాలనలో సర్వతోముఖాభివృద్ధి సాదించామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా 46531 చెరువులను పునరుద్దరించి పూర్వ వైభవం తీసుకొచ్చారన్నారు. స్వరాష్ట్రంలో మత్స్యకారుల జీవితాల్లో కొత్త వెలుగులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో 7.60కోట్లతో 784అధునాతన ఫిష్‌మార్కెట్‌లు ఏర్పాటు అయ్యాయన్నారు. కోకాపేటలో 5ఎకరాల విస్తీర్ణంలో రూ.5కోట్లతో ముదిరాజ్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల ధనుంజయ్, సూరయ్య, వెంకటేశ్వర్లు, మండలాల అధ్యక్షులు కొత్తూరు రమేష్, ఉపేందర్, పిచ్చయ్య, వెంకన్న, శ్రీనివాస్, యాకయ్య, ప్రధాన కార్యదర్శులు, సొసైటి అధ్యక్షులు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌టి కాటన్ విత్తనాలు అమ్మిన వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తాం

మంథని - ప్రభాతవార్త

రానున్న ఖరీఫ్ సీజన్‌లో రైతులకు హెచ్‌టి కాటన్‌విత్తనాలు అమ్మే ఎరువుల వ్యాపారులపైన పీడీ యాక్టు నమోదు చేయటం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిణి పి.అనూష తెలిపారు. సోమవారం మంథని పట్టణంలోని గాయత్రి, శ్రీరామ ఫెర్టిలైజం దుకాణాలను టాస్క్‌ఫోర్సు అధికారులతోకలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాటా ్లడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు హెచ్‌టి కాటన్ విత్తనాలను విక్రయిఇంచిన వారిపైన కఠిన చర్యలు తీసుకోబడుతాయని రైతులు కూడ పూర్తి వివరాలు తెలుసుకుని విత్తనాలు కొనుగోలు చేయాలని ఆమె సూచించారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

కేసముద్రం, మే 22, ప్రభాతవార్త

విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని, రైతులకు పూర్తి స్థాయిలో సహకరించాలని మహబూబాబాద్ రూరల్ సిఐ రమేష్ కోరారు. కేసముద్రం రైతువేదిక భవనంలో సోమవారం మండల విత్తన డీలర్లతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. వానాకాలం సాగు సీజన్ త్వరలో ప్రారంభం కానున్న పరిస్థితుల్లో విత్తనాల ఆవశ్యకత ప్రధానమైందన్నారు. ప్రతి డీలరు విధిగా స్టాకు రిజిష్టర్లు నిర్వహించాలని, కెంపెనీల పిసిలు, ఇన్వెస్టులు నిర్వహిస్తూ విత్తనాలు ఖరీదు చేసిన ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. దుకాణాల వద్ద స్టాకు బోర్డులను ప్రదర్శించాలన్నారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తులు తిరిగి లైసెన్సులు లేకుండా కంపెనీ లేబుల్స్ లేకుండా విడి విత్తనాలు అమ్ముజూపినా, ఎటువంటి అనుమతి లేని విత్తనాలను విక్రయించే ప్రయత్నం చేసినా వెంటనే వ్యవసాయశాఖ, పోలీస్‌శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలనా్నరు. ఎంపిపి ఒలం చంద్రమోహన్ మాట్లాడుతూ విత్తన డీలర్లు ఇటు రైతులకు అటు వ్యవసాయాధికారులకు వారధులుగా పనిచేస్తూ రైతులకు విత్తనాలకు సంబంధించి మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలని



కోరారు. పంట దిగుబడులు ఆశాజనకంగా వచ్చేటట్లు సహకరించాలన్నారు. మండల వ్యవసాయాధికారి వెంకన్న మాట్లాడుతూ డీలర్లు విత్తన చట్టాలకు లోబడి మాత్రమే విక్రయాలు జరపాలని, నిర్వహించాల్సిన అన్ని రకాల రిజిష్టర్లు విధిగా నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనలను ఎవరు అతిక్రమించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం విత్తన దుకాణాలను సందర్శించి స్టాకును పరిశీలించారు. ఈ సమావేశంలో ఎస్ఐ తిరుపతి, తహసిల్దార్ సాంబశివుడు, జిల్లా డీలర్ల అసోసియేషన్ కన్వీనర్ ఓలం రేమష్ పాల్గొన్నారు.

# యువత క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయిలో రాణించాలి

**రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డా. అంజనేయగౌడ్**

ఏటూర్‌నాగారం, మే 22, ప్రభాతవార్త: యువత క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయిలో రాణించాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డా. అంజనేయగౌడ్ అన్నారు. సోమవారం స్థానిక జెడ్పి ఎస్ఎస్ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి సీఎం కప్ 2023 క్రీడా పోటీలను తెలంగాణ రాష్ట్రం క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ డా. అంజనేయ గౌడ్, ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్, ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య, అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఎ అంకిత్, ఏఎస్పి సంకీత్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజనేయ గౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆలోచన ధోరణి గ్రామీణ క్రీడా కారులను క్రీడా నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ క్రీడా కారులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో క్రీడా కారులకు నగదు ప్రోత్సహకాలు, ఇళ్ల స్థలాలు ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో 17 వేల క్రీడా మైదానాల నిర్మాణాల నిర్మాణం ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. క్రీడా కారులకు



ఉద్యోగాలలో 2 శాతం రిజర్వేషన్లు, ప్రొఫెషనల్ కోర్సులలో 0.5 శాతం, ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. బాక్సర్, నిఖత్, జరీన్‌కు ఒలంపిక్ లలో రూ. 2 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్రీడా ప్రాంగణాలలో యువత కేర్ టేర్‌లూగా పనిచేసి సంరక్షించాలని అన్నారు. అనంతరం కలెక్టర్ కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ జిల్లా స్థాయి క్రీడా పోటీలను 22 నుంచి 24 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా స్థాయి విజేతలను, రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ క్రీడా పోటీలకు ఐటిడీఏ ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జెడ్పిచైర్మన్ కుసుమ జగదీష్ మాట్లాడుతూ క్రీడా మైదానాలను తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో నెలకొల్పడం జరిగిందని, క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని అన్నారు.



జిల్లా స్థాయి క్రీడల్లో క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను కనరబరిచి రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందనాయక్, జిల్లా రైతు బంధు అధ్యక్షులు పల్లబుచ్చయ్య, జెడ్పి వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం, జెడ్పిసీఈఓ ప్రసూనారాణి, జిల్లా యువజన క్రీడల అధికారి కెవిఆర్ చారి, డీపీవో వెంకయ్య, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, ఎంపిపి అంతటి విజయ నాగరాజు, తహసీల్దార్ లక్ష్మణ్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి,నూతి కృష్ణ, ఎండి. ఖాజా పాషా, జెడ్పిటీసీలు కుమ్మరి స్వప్న చంద్రబాబు, అల్లి సుమలత శ్రీనివాస్, వైస్ ఎంపిపి తుమ్మ సంజీవరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, గండేపల్లి రాంనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరం ప్రారంభం

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: క్యాన్సర్ ప్రాథమిక స్థాయిలోనే గుర్తించుకొని తగిన చికిత్స చేయించుకోవాలని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలలో ప్రతిమ హాస్పిటల్ వైద్య బృందంచే ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబారాన్ని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్, శాసనసభ్యురాలు ధనసరి అనసూయ సీతక్క, గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య, ఐటీడీఏ పీఓ అంకిత్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇలా త్రిపాఠిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉచితంగా క్యాన్సర్ శిబిరాన్ని ఏర్పాటు చేయటం జిల్లాలో చాలా సంతోషమని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసించే ప్రజలు వైద్య పరీక్షల కోసం హైదరాబాదు, హనుమకొండ లాంటి పట్టణాలకు వెళ్లి చేయించుకోలేకపోతున్నారన్నారు. అలాంటి వారికి ఇలాంటి శిబిరాలు చాలా దోహద పడతాయని అన్నారు. క్యాన్సర్‌తో బాధపడే వారి కోసం ఉచిత మెగా క్యాన్సర్ శిబిరాం ఏటూరునాగారం సామాజిక వైద్యశాలలో 22, 23, 24 తేదీలలో నిర్వహించబడునున్నట్లు కలెక్టర్ తెలిపారు. 45



సంవత్సరాలు పైబడిన స్త్రీలు ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్ నిర్ధారించుకున్నట్లయితే వారికి ఉచితంగా వైద్యం అందించేందుకు ప్రతిమ హాస్పిటల్ సంసిద్ధంగా ఉందన్నారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని మహిళలు, పురుషులు గొంతు, ఊపిరితిత్తులు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, జెడ్పి కో ఆప్షన్ మెంబర్ వలియా బి, ఎంపీపీ విజయ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, జెడ్పి సీఈఓ ప్రసూన రాణీ, డిపిఓ వెంకయ్య, సర్పంచ్ రామ్మూర్తి, సిహెచ్‌సి సూపరిండెంటెంట్ డాక్టర్ సురేష్, తహసిల్దార్ లక్ష్మణ్, ప్రతిమ హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్ ప్రతీక్, డాక్టర్ అవినాష్, డాక్టర్ సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాల తనిఖీ



గూడూరు, మే 22, ప్రభాతవార్త

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న విత్తన దుకాణాలను గూడూరు ఎస్ఐ రాణాప్రతాప్, ఎఓ రాకేష్‌లు సంయుక్తంగా సోమవారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లో ఉన్న విత్తన సంచుల స్టాకును, కంపెనీల వివరాలను, పర్మిట్ పత్రాలు, బిల్లులను పరిశీలించారు. లాభాల కోసం దొడ్డి దారిన నకిలీ విత్తనాలను విక్రయించి రైతులను నష్టపరచవద్దని దుకాణ యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. తొలుత ఈనెల 20న పోలీస్‌స్టేషన్‌లో విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించిన ఎస్ఐ వారికి పలు సూచనలు చేసిన విశయం తెలిసిందే. ఆ తర్వాత రెండవ రోజే స్థానిక మండల వ్యవసాయాధికారితో కలిసి దుకాణాలను సందరి్శంచి పరిస్థితిని పరిశీలించడం ఈ సీజన్‌లో ప్రభుత్వం నకిలీ విత్తనాల విక్రయాలపై ఎంత సీరియస్‌గా దృష్టి సారిస్తున్నదో అవగత పరుస్తున్నది. దుకాణాలలో విత్తనాల స్టాక్‌ను పరిశీలించిన అనంతరం ఎఓతో చర్చించిన ఎస్ఐ దుకాణదారులకు పలు సూచనలు చేసారు. దుకాణాల ముందు విత్తనాల స్టాకుకు సంబంధించిన వివరాలతో కూడిన బోర్డులను ప్రదరి్శంచాలని ఆదేశించారు. ఏ కంపెనీల విత్తనాలు ఎయే రకాలు అందుబాటులో ఉన్నాయో కూడా వివరాలు పెట్టాలని తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు దృష్టికి వస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు గట్టిగా చెప్పారు.

## సబ్‌స్టేషన్‌తండాలో దుర్గమ్మతల్లి విగ్రహప్రతిష్ట

కేసముద్రం, మే 22, ప్రభాతవార్త



కేసముద్రం శివారు సబ్‌స్టేషన్‌తండాలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మతల్లి గుడిలో సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకుడు మురళీనాయక్ తండావాసులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. దుర్గమ్మతల్లి ఆశీస్సులు తండావాసులపై ఎల్లప్పుడు ఉండాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బండారు వెంకన్న, ఎంపిటిసి బాలునాయక్, సర్పంచ్ వెంకన్న, ఎస్సీసెల్ జిల్లా నాయకుడు సత్యానంద్, గోపాల వెంకట్‌రెడ్డి, యాదగిరి, నరేష్ పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాలలో మిషన్ భగీరథ నల్లాలను ఏర్పాటు చేయాలి

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాలు అయినా గంటల, కుంట, చింతలమూరి, చింతలపాడు, కొమరంభీమ్‌నగర్, రాయబంధం, ఎల్లెట్రల్లి గ్రామాలల్లో గిరిజనులు ఈ వేసవికాలంలో త్రాగునీరు లేక అల్లాడుతున్నారని, వెంటనే ఐటీడీఏ అధికారులు ఆయా గ్రామాలలో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్ల నీళ్లను ఏర్పాటు చేసి, త్రాగునీరు అందించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ములుగు జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు ఎట్టి ప్రకాష్‌డిమాండ్ చేశారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌లో ఐటీడీఏ మేనేజర్ శ్రీనివాస్‌కు సంఘ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎట్టి ప్రకాష్ మాట్లాడుతూ.. గిరిజన గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి ఏర్పడడంతో ఆయా గిరిజన గ్రామాల ప్రజలు సమీపంలో ఉన్న వాగుల్లోకి చెలిమల ద్వారా త్రాగునీటిని తీసుకువస్తున్నారు. కార్యక్రమంలో ఏటూరునాగారం మండల కన్వీనర్ రాజేష్, గొప్ప నవీన్, రాజు, సురేష్, మహేష్, జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతా

## పొన్నాల లక్ష్మయ్య పొంకనాలే తప్ప ప్రాంతానికి చేసిందేమీ లేదు

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, రాష్ట్రంలోనే పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం దేవరప్పుల మండలం మాదాపురం, అప్పిరెడ్డిపల్లి గ్రామాలకు కలిపి పడమటి తండాలో సింగరాజుపల్లి, నీర్మాల గ్రామాలకు సింగరాజు పల్లి తుమ్మ గార్డెన్‌లో వేర్వేరుగా జరిగిన ఆత్మీయ సమ్మేళనాలలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ డెబ్బై ఏళ్లుగా పాలించిన పార్టీలు అభివృద్ధి చేస్తే ఇప్పుడు ఇంత చేయాల్సి వచ్చేదా అని ప్రశ్నించారు. వారు పాలిస్తున్న ఇతర రాష్ట్రాల్లో చేయలేని పనులు ఇక్కడ చేస్తామని ప్రగల్బాలు పలుకుతున్నారని, అలాంటి వారిని నమ్మితే నట్టేటా మునిగినట్టే అన్నారు. పొన్నాల లక్ష్మయ్య పొంకనాలే తప్ప మంత్రిగా ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని, కేసీఆర్‌ను కాపాడుకుంటే మనల్ని కేసీఆర్ కాపాడుతాడన్నారు. పాలకుర్తి ప్రజలు మూడుసార్లు తనను బిడ్డగా ఎన్నుకున్నారని, వేర్వేరు పార్టీల గాలిలో కూడా తనను గెలిపించారని మీరు చూపిన ఆదరణను మరిచిపోలేనన్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలను అందరికి అందేలా చేస్తున్నానని, అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నానని పార్టీ నేతలు, కార్యకర్తలకు తెలిపారు. బీజేపీ అధికారంలోకి రాగానే రూ.200లకు గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పి రూ.1200 చేశారని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరలు విపరీతంగా పెంచి అన్ని వస్తువుల ధరల పెరుగుదలకు కారకులై నేడు ప్రజలపై పెనుభారం మోపారని మంత్రి అన్నారు. ఇప్పుడే వీళ్లే తెలంగాణ ప్రభుత్వానిన బదనాం చేసేందుకు ముందుకు వస్తున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ పాలన అద్భుతంగా ఉందని, రాష్ట్రం సుభిక్షంగా మారిందని, ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, దేశానికి మన రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని, మన పల్లెలు దేశానికి పట్టుకొమ్మలుగా మారాయన్నారు. ఈదశలో ఇంకా చేయాల్సిన అభివృద్ధి కొంత ఉన్నప్పటికీ ఇంత గొప్పగా గతంలో పరిపాలన సాగలేదని, అందుకే ప్రజలంతా సీఎం కేసీఆర్‌కు అండగా నిలువాలని, పార్టీశ్రేణులు ఇందుకు సహకారంగా నిలువాలని మంత్రి పిలుపునిచ్చారు. అంతకుముందుగా సీఎం కేసీఆర్ సందేశాన్ని సమ్మేళనంలో వినిపించారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి



**మహబూబాబాద్, మే22, ప్రభాతవార్త**
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జెడ్పిచైర్మన్ కుమారి బిందు తెలిపారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో సిఎం కప్పు క్రీడల్లో భాగంగా ఈ నెల 22నుండి 24వరకు మండలస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా స్థాయి క్రీడలను కలెక్టర్ శశాంకతో కలసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంగోతు బిందు మాట్లాడుతూ.. మండలస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లాస్థాయిలో పాల్గొంటున్నందున రాష్ట్రస్థాయిలో పాల్గొని జిల్లా కీర్తిని చాటాలన్నారు. యువతలో క్రీడల పట్ల మక్కువ పెంచేందుకు గ్రామస్థాయిలో తెలంగాణ క్రీడాప్రాంగాణాల పేరుతో క్రీడామైదానాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. యువతలో శక్తిసామర్థ్యాలు నిరూపించుకునేందుకు ఇది చక్కని అవకాశం అన్నారు. కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. సిఎం కప్పు క్రీడలు జిల్లాలో మండలస్థాయిలో 11విభాగాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాల్లో కబడ్డి, ఖోఖో, వాలీబాల్, బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్ వంటి క్రీడల్లో ఆరితేరిన వారున్నారన్నారు. మున్సిపాలిటీ అధికారులు స్టేడియం అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి చెన్నయ్య, అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పిసీఈవో రమాదేవి, అధికారులు సూర్యనారాయణ, సుధాకర్, కమీషనర్ ప్రసన్నరాణి, అనిల్‌కుమార్, కుర్షిద్, నర్సింహస్వామి, వెంకట్‌రెడ్డి, ఛత్రునాయక్, రవీందర్, భారతి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి

## జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్



**మహబూబాబాద్, మే22, ప్రభాతవార్త**
ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో పిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ప్రతి పిర్యాదును చట్టప్రకారం పరిష్కరించాలన్నారు. బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు పిర్యాదులు స్వీకరించడానికి అందుబాటులో ఉంటానని ఎస్పి శరత్‌చంద్రపవార్ తెలిపారు.

# గ్రీవెన్స్ ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్, మే22, ప్రభాతవార్త**
గ్రీవెన్స్ సెల్‌లో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఒసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌తో కలసి ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించాడు. ఈ సందర్భంగా గార్లమండలం ముల్కనూరు గ్రామానికి చెందిన నాయిని నాగరాజు తాను వికలాంగుడని తనకు బార్య, పిల్లలు ఉన్నారని తన కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉందని వికలాంగుల కోటాలో ఔట్‌సోర్సింగ్‌లో ఏదైనా జాబ్ ఇప్పించి ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని ఎన్‌జివోస్ కాలనీకి చెందిన శ్యామకూరి జ్యోతి డిగ్రీ పూర్తిచేసి కంప్యూటర్ నాలెడ్జి ఉండి నిరుద్యోగురాలిగా ఇద్దరు పిల్లలను, వృద్దాప్యంలో ఉన్న తండ్రిని చూసుకోవడం ఇబ్బందిగా ఉందని ఔట్‌సోర్సింగ్‌లో ఏదైనా ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని ధరఖాస్తులో కారారు. నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామానికి చెందిన రూపిరెడ్డి దిలీప్‌రెడ్డి తన భూమిలో గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వే చేసి రిపోర్టులో తన భూమిలో ఉన్న బోరు, పైప్‌లైన్‌కు సంబందించి సమాచారం ఇవ్వలేదని అధికారులకు తెలియజేసినప్పటికీ ఎలాంటి ఎంక్వైరి చేయలేదని విచారణ జరిపి తనకు నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. ఈ రోజు గ్రీవెన్స్‌లో వచ్చిన 92ధరఖాస్తులను పరిష్కారం కొరకు సంబందిత అధికారులకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో డిఆర్‌డి ఎపిడి సన్యాసయ్య, జెడ్పిసీఈవో రమాదేవి, జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# 24న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం

## ప్రమాణ స్వీకారానికి భారీగా తరలిరావాలి : సీతక్క

**ములుగు, మే 22, ప్రభాతవార్త :**



ఈ నెల 24న ములుగు జిల్లా కేంద్రంలో జరిగే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పటేల్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన పైడాకుల అశోక్‌కు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ ములుగు జిల్లా సమన్వయ కమిటీ, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని ఆమె తెలిపారు. గట్టమ్మ దేవాలయం నుండి జంగాలపల్లి వరకు భారీ ర్యాలీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అశోక్ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం చేసే తప్పిదాలను ప్రశ్నిస్తూ పార్టీ బలోపేతానికి పాటుపడాలని అన్నారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పటేల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పూజారి సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, బొల్లు దేవేందర్, చిటమట రఘు, ఎండీ. అప్సర్ పాషా, మైల జయరాం రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, రసపుత్ సీతారాం నాయక్, బండి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, మండల అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెకు పాకిన వెంచర్లు

## కనుమరుగవుతున్న పంటపొలాలు
## అనుమతుల్లేకుండానే భూమి చదును
## కొనసాగుతున్న భూమాఫియా ఆగడాలు



**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త**
ఒకప్పుడు పట్టణాలకు పరిమితమైన రియల్‌ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలు ఇప్పుడు గ్రామీణ ప్రాంతానికి పాకింది. కొంతమంది రియల్‌ఎస్టేట్ వ్యాపారులు పంటపొలాలను రైతుల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఆ భూమిని వెంచర్లకు అనుగుణంగా చదును చేసి కొన్నదానికంటే అధిక ధరలకు మధ్యవర్తుల ద్వారా విక్రయాలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే మహబూబాబాద్ మండలంలోని మల్యాల శివారు దామ్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని కెనాల్‌కాలువ సమీపాన సుమారు 5ఏకరాల భూమిని వ్యవసాయం పేరుతో గ్రామపంచాయతీ అనుమతుల్లేకుండా బండరాళ్లను చదునుచేసి ఆ భూమిలో వెంచర్లను హద్దులుగా ఏర్పాటు చేస్తున్నారు. ఒకప్పుడు దామ్యతండా ప్రాంతం అంతా రైతులు వ్యవసాయ భూములల్లో వివిధ రకాల పంటలు సాగుచేసుకునేవారు. ముఖ్యంగా గిరిజన రైతులు ఆ భూములల్లో ఆకుకూరలతోపాటు ఇతర కూరగాయాల పంటలను వేసవికాలంలో కూడా సాగుచేసి పట్టణాలకు తరలించి కుటుంబాలను పోషించుకునేవారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. కొంతమంది భూ ఆక్రమణదారులు రియల్‌ఎస్టేట్ వ్యాపారం పేరుతో అమాయక గిరిజన రైతుల నుండి పంటసాగులో ఉన్న భూములను తక్కువ ధరలకు కొనుగోలు చేసి రైతులను మోసం చేస్తున్నారని కొంతమంది రైతులు అంటున్నారు. గుట్టలే కాదు చిన్నచిన్న బండరాళ్లను కూడా తొలగించి ఆ భూమిని చదునుచేసి అమ్ముకుంటున్నారని తెలుపుతున్నారు. దీనికి కొంతమంది రాజకీయ పార్టీ నాయకుల సహకారం ఉండడం వలనే ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని ఇప్పటికైనా అధికారులు వీటిని అరికట్టాలని, గ్రామాలల్లో ఎలాంటి పనులు చేసినా కచ్చితంగా గ్రామపంచాయతీ అనుమతులు పొందేవిధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**-భూమి యజమానికి నోటీసులిచ్చాం..**
**దామ్యతండా కార్యదర్శి జగన్:**
గతంలో కెనాల్ కాలువ పక్కన చిన్నచిన్న బండరాళ్లు ఉండేవి. ఆ భూమికి పట్టా ఉంది. ఆ బండరాళ్లను చదునుచేసి వ్యవసాయానికి ఉపయోగిస్తామని భూమి యజమాని చెప్పారు. అయితే గ్రామపంచాయతీ అనుమతి తీసుకోవాలని గత కొద్ది రోజుల క్రితం గ్రామపంచాయతీ నుండి నోటీసులిచ్చాం.